ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 183 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎన్నికల కమిషనర్‌గా కుముదిని బాధ్యతలు



# స్కిల్ వర్సిటీ నిర్వహణకు వందకోట్లు

### కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలి
### బోర్డుతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**
తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ నిర్వహణకు ప్రభుత్వం తరఫున రూ.100కోట్లు కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. యూనివర్శిటీ పూర్తిస్థాయి నిర్వహణకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుకు ముందుకు రావాలని సీఎం కోరారు. సచివాలయంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ బోర్డుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, యూనివర్శిటీ బోర్డు ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. యూనివర్శిటీ నిర్వహణకు ఎవరికి తోచింది వారు వివిధ రూపాలలో సహకారం అందించాలని సీఎం కోరారు. ఈ ఏడాది నుంచే స్కిల్ యూనివర్శిటీలో ప్రారం భించే పలు కోర్సులతోపాటు కీలక అంశాలను అధికారులు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. తెలంగాణ నుంచి నైపుణ్యం కలిగిన యువతను ప్రపంచానికి అందించాలన్న సీఎం ఆలోచన గొప్పదని ఆనంద్ మహీంద్రా కొనియాడారు. మంచి విజన్ ఉన్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అంటూ ప్రశంసించారు. అందుకే యూనివర్సిటీ బోర్డు ఛైర్మన్‌గా ఉండాలని ఆయన కోరగానే అంగీకరించినట్టు ఆనంద్ మహీంద్రా తెలిపారు.



# కాశ్మీర్‌ను దోచుకున్న ఆ మూడు కుటుంబాలు

### వారు యువతకు రాళ్లు ఇస్తే...
### మేంపెన్నులు పుస్తకాలు ఇచ్చాం
### కాశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



# చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ధోరణి

- అన్ని రంగాల్లోనూ అవినీతి కార్యక్రమాలే
- మిషన్ భగీరథలో 15 నుంచి 20 వేల కోట్ల అవినీతి
- 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి..అప్పులు
- విపక్ష పార్టీ తీరుపై ఘాటు విమర్శలు చేసిన పొంగులేటి




# రాహుల్ వదిలిన బాణాన్ని నేను

### అధిష్టానం కోరుకున్నట్లుగా పనిచేస్తా -పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**
వెనుకబడిన వర్గాల విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తన కార్యవర్గంలో 60శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అవకాశం కల్పిస్తానన్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు హనుమంతరావు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. పలువురు మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, కమిషన్ ఛైర్మన్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ... బీసీల కులగణన గురించి భాజపా, భారాస చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ఆ రెండు పార్టీలకు బీసీల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తాను రాహుల్ గాంధీ వదలిన బాణాన్నని చెప్పిన ఆయన.. అధిష్ఠానం కోరుకున్నట్లుగా నడచుకుంటానని స్పష్టం చేశారు. సెక్రటేరియేట్ ఎదుట ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ అంటున్నారని, ఇక భారాస అధికారంలోకి రావడం కలేనని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల పాలనలో తెలంగాణ తల్లి ఎందుకు గుర్తు రాలేదని నిలదీశారు. బడుగు బలహీన వర్గాల మద్దతుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఆయన.. వారందర్నీ గుండెల్లో పెట్టుకొని వారి కలలను నిజం చేస్తూ ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కులాలను పక్కన పెట్టి, బీసీలంతా ఐక్యంగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు.



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

### వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలి
### అధికారులకు సిఎస్ శాంతికుమారి ఆదేశం



## భద్రాద్రిలో విమానాశ్రయం
# ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రి రామ్మోహన్‌ను కోరిన తుమ్మల



## 15 ఏళ్లు దాటిన వాహనాలు
# తక్కుకిందకే

### ముసాయిదా సిద్దం చేస్తున్న ప్రభుత్వం
### కేంద్ర మార్గదర్శకాల మేరకు నిర్ణయం



# చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ధోరణి

వరంగల్,సెప్టెంబర్18(అక్షరం న్యూస్): తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతిపక్ష పార్టీలు తమపై విమర్శలు చేస్తున్నారని విపక్ష పార్టీపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. పని చేస్తున్న కాంగ్రెస్‌పై గత పాలకులు బట్టకాల్చి మీద వేస్తున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా నర్సంపేటలో మంత్రులు దామోదర్ రెడ్డి, కొండా సురేఖలతో కలసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. గత ప్రభుత్వం చేసిన అవినీతిని కప్పిపుచ్చు కోవడానికే తమపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీలే కాదు.. ఇవ్వని హామీలను కూడా రేవంత్ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఉందన్నారు. మిషన్ భగీరథపై సర్వే చేస్తే 53 శాతం ఇళ్లకు మంచి నీళ్లు రావడం లేదని తేలిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రూ. 73 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామన్నారు. రూ. 18 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశామన్నారు. అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ పక్కాగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఇరిగేషన్‌లో రూ. లక్ష కోట్లు, మిషన్ భగీరథ పేరుతో రూ. 15 నుంచి 20 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ నెలాఖరులో గానీ.. వచ్చే నెల మొదటి వారంలో కానీ అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. దార్శనికత ఉండాలి కానీ.. అవకాశవాదం ఉండకూడదన్నారు. ఓరుగల్లు అభివృద్ధిని గత పాలకులు పట్టించు కోలేదని మంత్రి విమర్శించారు. రాష్ట్రంలో రూ. 650 కోట్లు విద్య కోసం ఖర్చుచేసి తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. 119 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ని కట్టించబోతున్నామని మంత్రి చెప్పారు. 25 ఎకరాలలో ఒక్కొక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని నిర్మిస్తున్నామని అన్నారు. రూ. 110 కోట్లతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. ప్రతిపక్షంగా చెప్పుకుంటున్న వారు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి జీర్ణించుకోలేకపోతున్నారని.. అందుకే ప్రతి దాన్ని రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వారి ప్రభుత్వ హయాంలో వారు చేసి చేసిన తప్పులు.. ఇప్పుడూ జరుగుతున్నాయనే భ్రమలో బ్రతుకుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలనుద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎద్దేవా చేశారు.

## 15 ఏళ్లు దాటిన వాహనాలు

# తుక్కుకిందకే

**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**

తెలంగాణలో 15ఏళ్లు దాటిన వాహనాలను తక్కు కింద మార్చేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన వాయు, శబ్ద కాలుష్యాన్ని నియత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2025, జనవరి ఒకటవ తేదీ నుంచి ప్రమాదకరమైన మరియు కాలుష్యకారక వాహనాలను స్క్రాప్‌కు పంపాలని నిర్ణయించింది. 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలు....అవసరమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఫెయిల్ అయితే... ఆ వాహనాలకు ఇకపై రిజిస్ట్రేషన్ చేయరు. రోడ్లపై తిరిగేందుకు ఆ వాహనాలకు అనుమతి ఉండదు. వెహికల్ ఫిట్‌నెస్ పరీక్షలో పాసయితే... గ్రీన్ ట్యాక్స్ చెల్లించి... మూడు నుంచి ఐదేళ్లు అదనంగా నడుపుకోవచ్చు. ఫిట్‌నెస్ టెస్ట్‌లో ఫెయిల్ అయిన వాహనాలు మాత్రం స్క్రాప్‌కే. అలా కాదని... ఆ వాహనాలను రోడ్డెక్కిస్తే... అధికారులు తగిన చర్యలు తీసుకుంటారు. తెలంగాణలో ప్రస్తుతం 15ఏళ్లు పైబడిన వాహనాలు 30లక్షలకుపైగా ఉన్నాయి. అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే 20లక్షలకుపైగా వాహనాలు ఉన్నాయి. వాటిలో 15 లక్షలు బైక్‌లు కాగా.. మూడున్నర లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు, 20వేల ఆటో రిక్షాలు ఉన్నాయి. రవాణా శాఖ ఇప్పటికే స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసి... ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. ప్రస్తుతం ఢిల్లీలో మాత్రమే 15ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. అయితే.. కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌తోపాటు అనేక రాష్ట్రాలు తెలంగాణ తరహాలోనే త్వరలోనే ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నాయి.

దాదాపు వెయ్యి ఆర్టీసీ బస్సులు స్క్రాప్‌కు వెళ్లాల్సిన కేటగరిలో ఉన్నాయి. అంతేకాదు... దాదాపు 2వేల స్కూల్ బస్సులు కూడా 15ఏళ్లు పైబడినవే. అందుకే.. తెలంగాణ ప్రభుత్వం పాత వాహనాల స్క్రాపింగ్‌ను
ప్రోత్సహించేందుకు పన్ను రాయితీని పరిశీలిస్తోంది. పాత వాహనాలు తుక్కుకు ఇచ్చేసి.. కొత్త వాహనాలను కొనుగోలు చేసే క్రమంలో... మోటారు వాహనాల పన్నుపై 10 శాతం నుంచి 15 శాతం వరకు రాయితీని అందించాలని కూడా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. స్క్రాపేజ్ విధానానికి సంబంధించిన ముసాయిదాను ఇప్పటికే సమర్పించామని... రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఆమోదించే అవకాశం ఉందని రవాణా శాఖ అంటోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత... ఈ విధానం అమల్లోకి వస్తుందని. వాహన స్క్రాపింగ్ ప్రారంభమవుతుందని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు చెప్తున్నారు. వాహనాల స్క్రాపింగ్ కోసం ఇప్పటికే మూడు కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. కాలుష్య కారకమైన వాహనాలను, రోడ్డుపై నడిపేందుకు అర్హత లేని వాహనాలను తొలగించడమే తమ లక్ష్యమని అంటున్నారు ట్రాన్స్‌పోర్ట్ అధికారులు. ప్రభుత్వ శాఖలోని 15ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సున వాహనాలకు సంబంధించి ఖిం శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ ఆటో, మోటర్ వెల్ఫేర్ యూనియన్ డిమాండ్ చేస్తోంది. జీహెచ్ఎంసీలో ఆటో టిప్పర్లు, అంబులెన్సులు,, ÷రిరజన్లు, ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రభుత్వ వాహనాలు పొగను వెదజల్లుతూ రోడ్లపై తిరుగుతున్నాయి. 15ఏళ్ల దాటిన ప్రైవేట్ వాహనాలను రద్దు చేసినట్టే... ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్‌కు పంపాలని కోరుతున్నారు. 15ఏళ్లు దాటిన వాహనాలతో రోడ్డుప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కేంద్ర మంత్రిత్వ శాఖ చెప్తోంది. 2022లో... 15 ఏళ్లు దాటిన వాహనాల వల్ల... రాష్ట్రంలో 1306 ప్రమాదాలు జరిగాయని తెలిపింది. ఆ ప్రమాదాల్లో 418 మంది మరణించగా... 1100 మందికిపైగా గాయపడ్డారని నివేదిక ఇచ్చింది. ÷ూత ఆటోమొబైల్స్.. ముఖ్యంగా 15ఏళ్లు పైబడిన వాహనాల్లో తరచూ సాంకేతిక సమస్యలు తలెత్తు తుంటాయని రోడ్ సేఫ్టీ అధికారులు చెప్తున్నారు. బ్రేక్ ఫెయిలవడం వంటివి ఎక్కువగా జరుగుతాయంటు న్నారు. అంతేకాదు క్లచ్‌లు కూడా గట్టిగా మారతాయి, గేర్లు మార్చడం కష్టంగా మారుతుంది. అలాంటప్పుడు... వాహనం ఆగిపోతుంది. లేదా వాహనంపై డ్రైవర్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కనుక... వీలైనంత వరకు కాలం చెల్లిన వాహనాలు నడకపకపోవడమే ఉత్తమం అని రోడ్ సేఫ్టీ నిపుణులు అంటున్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**

కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పర్యవేక్షణ కోసం ఏర్పాటైన మేనేజ్‌మెంట్ కమిటీ మొదటి సమావేశం జరిగింది. సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొడంగల్, మధిర నియోజకవర్గం, లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను వచ్చే నెలాఖరులోగా ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పరిపాలనా అనుమతుల కోసం ప్రతిపాదనలు సమర్పించేందుకు అనుసరించాల్సిన విధానాలు, ప్రతిపాదనల ప్రక్రియకు నోడల్ విభాగం ఖరారుపై చర్చించారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ, రెసిడెన్షియల్ పాఠశాలలకు భూములు కేటాయించడంపై సమావేశంలో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రతివారం సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్‌రాజు, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, బి వెంకటేశం, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణభాస్కర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# బివిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 19 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :**

నిర్దేశించిన లక్ష్యం మేరకు ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి మినీ సమావేశ మందిరంలో వివిధ బ్యాంకులకు చెందిన అధికారులతో, జిల్లాస్థాయి అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలను పరిగణలోకి తీసుకొని రుణాలు మంజూరు చేయాలని, వ్యవసాయ రంగ అభివృద్ధికి రుణాలు ఎంతో ముఖ్యమని చెప్పారు.రుణాల మంజూరు తో రైతులు ఆధునిక వ్యవసాయ పరికరాలు కొనుగోలు, వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అంతర్జాల సేవలు అందుబాటు లేని కారణంగా ప్రజలు పౌర సేవలతోపాటు మారుమూల గ్రామాలలో బ్యాంకింగ్ సేవలు పొందడానికి ఆటంకం కలుగుతుందని బివిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల అధికారులతో సమావేశం నిర్వహించుటకు కార్యచరణ తయారు చేయాలని తెలిపారు.ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో బ్యాంకులు ఖాతాలు ప్రారంభించడానికి అన్ని బ్యాంకులకు లక్ష్యాలు కేటాయించాలని ఎల్ డి ఎం కు సూచించారు.ఐ టి డి ఏ ద్వారా పెండింగ్ లో ఉన్న యూనిట్లపై మంజూరుకు చర్యలు చేపట్టడంతో పాటు నివేదికలు అందజేయాలని చెప్పారు. మత్స్యకారులకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మండలం చండ్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో గిరిజన రైతులు బ్యాంకు రుణం ద్వారా మూడు కోట్ల వ్యయంతో కోల్డ్ స్టోరేజ్ స్థాపించుకున్నారని, దానిని మార్గదర్శకంగా తీసుకుని జిల్లాలోని రైతులు బ్యాంకు రుణాల సహాయంతో మరిన్ని కోల్డ్ స్టోరేజ్ లు నిర్మించుకోవాలని సూచించారు. జిల్లాలోని 23 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాదు నుండి ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు మరియు శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నారని,ఆ సందర్భంలోఅన్ని బ్యాంకులు రుణమేళాలు, రెన్యువల్సు నిర్వహించాలని,రైతులకు నూతన వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను కోరారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైతులు వ్యవసాయానికి ఈ ఆధునిక కాలంలో కూడా ఎద్దులను వాడుతున్నారని, వాటి ఖరీదులో మినీ ట్రాక్టర్స్, వాడుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్, ఎస్సీఈడీ కార్పొరేషన్ సంజీవరావు, ఆర్బిఐ నుంచి పృధ్వి, చీఫ్ మేనేజర్ లోన్స్ శ్రీ నివాస్, ఏపీ ఏపీజీవీబీ ఆర్ ఎం, ఎం ఉదయ్, ఐటీడీఏ ఎస్ ఓ వివిఎన్ భాస్కరరావు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు పాల్గొన్నారు

# ఘనంగా అయ్యప్ప ఆలయ వినాయకుని నిమజ్జన శోభా యాత్ర

-11 రోజుల పూజా కార్యక్రమం అనంతరం

-12 వ రోజు జరిగిన నిమ్మజ్జన శోభా యాత్ర



చొప్పదండి/ కరీంనగర్,సెప్టెంబర్ 19( అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని వెంకటేశ్వర మణికంఠ ( అయ్యప్ప ) ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జన శోభా యాత్ర 12 రోజున బుధవారం రోజున నిర్వహించారు. సాదారణంగా వినాయకుని నిమజ్జన ర్యాలీ తొమ్మిది రోజులు ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమం చేసిన తర్వాత 10 వ రోజున నిమజ్జనం నిర్వహిస్తారు. కానీ అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం నిమజ్జనం 12 రోజున బుధవారం సాయంత్రం మొదలు అయి రాత్రి వరకు నిర్వహించారు. ఈయొక్క శోభా యాత్ర అయ్యప్ప ఆలయం వద్ద మొదలు అయి అంబేద్కర్ చౌరస్తా గుండా భూపాలపట్నం రోడ్డు లోని శాంతి నగర్, వినాయక నగర్ ల గుండా శోభా యాత్ర జరిగి చిన్న కాలువ వద్ద తిరిగి వెనక్కు పయనమై అయ్యప్ప ఆలయం వద్ద గల బస్ స్టేషన్ ప్రాంగణం లో వినాయక విగ్రహం రథాన్ని ఉంచి అట పాటలతో డ్యాన్స్ లు చేసినారు.ోభా యాత్ర జరిగిన దారి గుండా కూడా భక్తులు పాటలు పాటలకు డ్యాన్స్ లు కూడా చేసినారు.ఈయొక్క గణనాతుడు ఎక్కువ ఎత్తు ఉండటం వలన శోభా యాత్ర వెళ్లే దారి వెంబడి ముందు జాగ్రత్త గా విద్యుత్ సరఫరా ని కూడా నిలియవేశారు.

# భద్రాద్రిలో విమానాశ్రయం ఏర్పాటు చేయండి

**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలిసి వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం తెలిసిందే.నాటి ప్రభుత్వం టెక్నో ఎకనామిక్ ఫీజ్‌బిలిటీ రిపోర్టును రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. గతంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించతలపెట్టిన విమానాశ్రయ భూములకు సంబంధించి సైట్ క్లియరెన్స్ ఇవ్వాలని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు నివేదికలో ప్రభుత్వాన్ని కోరారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు సైతం సానుకూల నివేదిక ఇవ్వడంతో జిల్లా ప్రజల చిరకాల కోరికగా ఉన్న విమానాశ్రయం ఏర్పాటు ప్రక్రియకు నాడే బీజం పడింది.

## సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చెయ్యాలి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగుడెం/ 19 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ : పోరాడి సాధించుకున్న తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డు ను ప్రక్షాళన చేయాలని తెలంగాణా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు గురువారం ఉదయం శేషగిరి భవన్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లిఖార్జున్ అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం లొ అయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ సంక్షేమ మండలి నీ కార్మిక సంఘాల ప్రతిధులతో పాలక మండలి నీ నియమించాలని సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లకు దారాదత్తం చేసే ఆలోచన విరమించుకోవాలని అయన కోరారు సంక్షేమ పథకాలకు కార్మిక సంఘాల లెటర్ హెడ్ తోనే చెయ్యాలని సహజ మరణానికి 5లక్ష లకు, యాక్షడెంట్ ఇన్సూరెన్స్ 10 లక్షలు, పెంచాలని వివాహా ప్రసూతి సహాయం లక్ష కు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశం లొ ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు ఎస్.కె సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రం లో కార్మికుల కుటుంబాలు ఆరోగ్యం పరిరక్షణ కోసం ఈ ఎస్ ఐ హాస్పిటల్ కొత్తగూడెం లో 100 పడకలు తో ఏర్పాటు చెయ్యాలి అని, లేబర్ అడ్డల వద్ద కార్మికులకు సెల్టర్ లు మరుగు దొడ్లు ఏర్పాటు చెయ్యాలి అని, కొత్తగూడెం లో డీసీల్ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.

ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జామాలయ్య, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ భవన నిర్మాణకార్మిక సంఘ జిల్లా కార్యదర్శి పోగుల కోటేశ్వరరావు నాయకులూ సీతారాములు కృష్ణ సురేందర్ రెడ్డి నరసింహారావు చిన్నా మల్లేష్ సత్యనారాయణ తదితులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ నాలా ఏరియా లో ఏర్పాటు చెసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఏరియా అధికారులు,యూనియన్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ రుద్రంపూర్/ 19 సెప్టెంబర్/ అక్షరం న్యూస్: సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ నాలా ఏరియాలో కొలువైన సిద్ధి విఘ్నేశ్వర మండపం నందు వినాయక నిమజ్జన%శీ% అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ముఖ్య అతిథులుగా పాల్గొని, వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మంచి జరగాలని, పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జీ.కే.ఓ.సి, పి.ఓ,శ్రీరామ్ రమేష్,సివిల్ ఏజిఎం, రామకృష్ణ, జి.ఎం.పర్సనల్ శివ కేశవరావు, ఎస్ఎస్ఓ వి.శ్రీనివాసరావు,డివై.పి.ఎం,మజ్జి మురళి, శ్రవణ్ కుమార్, ఉపేందర్ బాబు, అనిల్ ఏఐటీయూసీ నాయకులు వీరస్వామి,, సూర్య ప్రభ, నకరికంటి శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శిలు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, డి శంకర్ బాబు, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, ఏం.కొమరయ్య, పోశం శ్రీనివాస్, రాంబాబు, అశోక్, వై రవి, రవీందర్, నరేష్, రమేష్, శ్రీకాంత్ శర్మ, నాగ మోహన్, గుమ్మడి శ్రీనివాస్ ,కొలిపాక సత్యనారాయణ, బస్తీ వాసులు ఆర్గనైజర్స్. మైస రాజేష్, ఎర్ర వేణి అశోక్, మోతుక రాజేష్, శ్రీనివాస్, వాసు, లక్ష్మణ్, జునేద్, రిషి, దినేష్, మణికంఠ, శశాంక్, సిద్ధార్థ, వికాస్, రంజిత్, సుబ్బు, ధనుష్, తాటి చెందు, సాగర్, నారాయణ ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# కాశ్మీర్‌ను దోచుకున్న ఆ మూడు కుటుంబాలు

శ్రీనగర్,సెప్టెంబర్19:జమ్మూకశ్మీర్‌పై కుట్రలు చేసే ప్రతీ శక్తినీ ఓడించి తీరతాం. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం జమ్మూకశ్మీర్‌లో పర్యటించారు. శ్రీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని.. కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలపై మరోసారి ధ్వజమెత్తారు. ఈ కేంద్రపాలిత ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. విద్యకు దూరమైన మన యువత చేతిలో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ పార్టీలు రాళ్లు పెట్టాయి. వారి స్వప్రయోజనాల కోసం మన పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మూడు కుటుంబాలు జమ్ము కశ్మీర్‌ను దోచుకున్నాయని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీనగర్‌లో ఏర్పాటు చేసిన
భారీ బహిరంగ సభలో మోదీ పాల్గొని మాట్లాడారు. జమ్ము కశ్మీర్‌ను దోచుకోవటం తమ జన్మ హక్కు అన్నట్లు ఆ మూడు కుటుంబాలు ప్రవర్తిచాయి. మూడు పార్టీలు జమ్ము కశ్మీర్ యువత భవిష్యత్తు నాశనం చేశాయి. ఆ మూడు పార్టీలు కశ్మీర్ యువత చేతికి రాళ్లు ఇచ్చి విధ్వంసాలు సృష్టించేవి.. బీజేపీ మాత్రం పుస్తకాలు, పెన్స్ ఇస్తోందన్నారు. స్కూల్స్‌ను కూడా ఉగ్రవాదులు టార్గెట్ చేశారంటే.. వారు ఎంత ద్వేషంతో ఉన్నారో అర్థం అవుతుంది. ఇప్పుడు జమ్ము కశ్మీర్ యువత చేతిలో రాళ్లు కాదు.. బుక్స్, పెన్నులు కనిపిస్తున్నాయి. ఎయిమ్స్, ఐఐటీ ఏర్పాటు వార్తలు ఇప్పుడు జమ్ములో వినిపిస్తున్నాయి. కశ్మీర్‌లో ఉపాధి అవశాలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని మోడీ వివరించారు.

## ఎన్నికల కమిషనర్‌గా కుముదిని బాధ్యతలు

**హైదరాబాద్,సెప్టెంబర్19(అక్షరం న్యూస్):**


తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమితులైన ఐఏఎస్ అధికారి రాణి కుముదిని బాధ్యతలు స్వీకరించారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన రాణి కుముదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో పనిచేసి గత జులైలో పదవీ విరమణ పొందారు. రాణి కుముదిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయంలో ఎస్ఈసీగా ఆమె బాధ్యతలు చేపట్టారు. మూడేళ్లపాటు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా కొనసాగనున్నారు.



## బట్టల షాపులో పట్టపగలే చోరీ.. మహిళా కిలాడీల హల్‌చల్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -19(అక్షరం న్యూస్ )**

ప్రస్తుతం సమాజం మోసాల మయం అయిపోయింది. ఎవర్నీ నమ్మే పరిస్థితి లేదు. అయ్యో అని జాలి పడి సాయం చేయబోతే.. ఉన్నదంతా ఊడ్చుకునే వెళ్లిపోయే ముఠాలు పెరిగిపోయాయి. మనం ఇప్పుడు అడవిలో ఉన్నట్లు భావించాలి. ఎవరు.. ఎటువైపు నుంచి దాడి చేస్తారో తెలీదు. అందుకే ప్రతిక్షణం అలెర్ట్‌గా ఉండాలి. ఇక దొంగతనాలు ట్రెండ్ కూడా మారిపోయింది. ఒకప్పుడు రాత్రళ్లు దొంగలు పడి దోచుకెళ్లేవారు. కానీ ఇప్పుడు పట్టపగలే కానిచ్చేస్తున్నారు మహిళ లు చీరల షాప్ కి వచ్చి యజమాని నరేష్ కన్నుగప్పి అపహరించారు సీసీ కెమెరాలు రికార్డ్ అయింది ముస్తాబాద్ మండల కేంద్రం లోని లిప్సిక సారీ సెంటర్ లోకి ఐదుగురు మహిళలు చీరలు కొంటున్నట్లు బిల్డప్ ఇచ్చి.. ఇద్దరు కొనుగోలు చేస్తునట్లు నటిస్తూ ఉంటే మిగితా ముగ్గురు చప్పుడు కాకుండా మహిళ కీలాడీలు చేతివాటం చూపెట్టారు పదివేల విలువ గల చీరెలు మాయం చేసి వాటిని ఎత్తుకెళ్లారు.సీసీ ఫుటేజ్ చూసి అవాక్కైన యజమాని.. పోలీసులను ఆశ్రయించాడు. స్థానిక ఎస్ ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు



## ఎమ్మెల్యే కాంతారావుకు ఫోటోఫ్రేమ్ అందజేత

**మద్నూర్ / సెప్టెంబర్ 19 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

విదేశాల నుండి తిరిగి వచ్చిన జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావుకు మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు క్యాంపు కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. గురువారం రోజున జుక్కల్ లోని క్యాంపు కార్యాలయానికి వెళ్లి జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావుకు అమెరికాలో రాహుల్ గాంధీ తో ఇద్దరు కలిసి దిగినటువంటి ఫోటోను మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటో ఫ్రెమ్ అందించి శాలువా తో సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు కు ఫోటో ఫ్రేమ్ ప్రధాన కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారస్వార్ సాయిలు, చౌలవార్ హన్మాండ్లు, సాయి పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, మాజీ మండల అధ్యక్షుడు వాటనల్ వార్ రమేష్, రామ్ పటేల్, అమూల్, బాలు యాదవ్, మెనూర్ గ్రామ మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, సురేష్ జుబ్రే, సాయి కుమార్ కామట్ వార్ తదితరులు పాల్గొన్నారు.



# లైంగిక వేధింపులకు గురవుతున్న ఎస్వీఎన్ కాలనీ మహిళలు .

## పట్టించుకోని అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు




**గుంటూరు, సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల మీద చిన్న పిల్లల మీద లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వారిపై కఠిన చట్టాలు తీసుకురావాలని వారిని అరికట్టేందుకు ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలు పడుతుంటే గుంటూరు జిల్లా ఎస్వీఎన్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాల వారి చిన్న పిల్లలను సైతం వదలకుండా అక్కడ వాచ్మెన్లు లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారు. ఎస్వీఎన్ కాలనీ లో అపార్ట్మెంట్లో. మహిళలపై జరుగుచున్న లైంగిక దాడులు, మహిళలకు, చిన్న పిల్లలకు రక్షణ కల్పించడంలో అపార్ట్మెంట్ కమిటీ మెంబర్లైన ప్రెసిడెంట్, సెక్రటరీ లైంగిక వేధింపులు వారు చేస్తున్నారా... లేక వీరే ఎవరి చేత అయినా వేధింపులు గురి చేస్తున్నారా.... అనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రక్షక వలయాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు మరియు లైంగిక వేధింపులు విషయంలో నిర్లక్ష్యంగా ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుంటే ఎస్ వి ఎన్ కాలనీలో అపార్ట్మెంట్ లో ఉన్న మహిళలకు మరియు బాలికలకు మాత్రం రక్షణ లేకుండా, సీసీ కెమెరాలు పెట్టకుండా అక్కడి కమిటీ మెంబర్స్ నిర్లక్ష్యం వహిస్తూ, వారే ఈ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఈ ఎస్ వి ఎన్ కాలనీలోనే అపార్ట్మెంట్ కమిటీయేఈ పనులు చేయిస్తున్నట్లు సమాచారం. కనీసం ఆ కాలనీలో ఏమిటి ఇలా చేస్తున్నారు అని ఎవరైనా ప్రశ్నిస్తే అద్దె గృహాల్లో నివసిస్తున్న వారిని గృహ యజమానులు, కమిటీ సభ్యులు వారిని గృహాల నుండి ఖాళీ చేయించుటకు, దాడులు చేయుటకు సిద్ధపడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమగ్ర విచారణ జరిపించి లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# సృజనాత్మకతను పెంపొందించడమే రోబోటిక్ విద్య ప్రధాన లక్ష్యం

### జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రెడ్డి


**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 19:**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు వారి సమస్య పరిష్కార సామార్థ్యాలను మెరుగుపర్చడానికి రోబోటిక్స్ విద్య దోహదపడుతుందని జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రెడ్డి అన్నారు. విద్యారంగంలో సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో సోహం అకాడమీ 'రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్' మరో ముందడుగు వేసిందని, సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో జిల్లాలోని మరో ఐదు పాఠశాలల్లో రోబోటిక్స్ ఇన్ అకాడెవి క్స్ శిక్షణ కార్యక్రమంలో 546 మంది విద్యార్థులకు శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిందని ఆయన తెలిపారు. మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు గురువారం పాఠశాలలో సర్టిఫికెట్లతో పాటు రోబోటిక్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోబోటిక్స్ ఇన్చార్జీలు సురేందర్, లావణ్య, నాగభూషణం, కో-ఆర్డినేటర్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు.111

# ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో హిందీ నోటింగ్ డ్రాఫ్టింగ్ పోటీ



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ సేవా భవన్‌లో హిందీ ప క్షోత్సవాల్లో భాగంగా ఉద్యోగులందరికీ నోటింగ్ డ్రాఫ్టింగ్ పోటీ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంపత్ కుమార్ రాము,జి ఏం మెయింటెనెన్స్, మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలలో మరింత చురుగ్గా పాల్గొనాలని వారి అధికారిక పనుల్లో హిందీని ఎక్కువగా ఉపయోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని అధికార భాష పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.సాయంత్రం స్పందనలో ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులందరికీ హిందీ క్విజ్ పోటీ కూడా నిర్వహించబడుతుంది

# వరద బాధితులకు నెల వేతనాన్ని విరాళంగా అందించిన ఎమ్మెల్యే :కూనంనేని



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ సెప్టెంబర్.19/ అక్షరం న్యూస్ :**
ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తన నెల జీతాన్ని విరాళంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి చెక్కును అందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వరదల వల్ల రాష్ట్రంలో భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్ర ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై వత్తిడి తేవాలని కోరారు.

# మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్):**
ఒకరికి ఇల్లు విక్రయించి అన్న మరణించగా తమ్ముడు మరొకరికి రిజిస్ట్రేషన్ చేయడంతో అతనిపై చీటింగ్ కేసు నమోదైంది. వంగర ఎస్సై దివ్య తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ గ్రామానికి చెందిన అంబాల బాబు ఇదే మండలంలోని రాంనగర్ మంగళపల్లి గ్రామంలో ఏమునూరి ఓనేశ్ అనే వ్యక్తి ఇల్లు అతని కుటుంబ సభ్యుల సమ్మతంతో కొనుగోలు ఒప్పందం చేసుకున్నాడు. సదరు ఇల్లు కోసం ఒప్పందం ప్రకారం రూ.9 లక్షలు చెల్లించాడు. కొన్ని రోజులకు ఓనేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ క్రమంలో ఆతని తమ్ముడు ఏమునూరి సంపత్ అంతకు ముందే అమ్మిన విషయం తెలిసి కూడా సదరు ఇల్లు తన మేనమామకు విక్రయించాడు. కాగా తనను మోసం చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసాడని బాధితుడు బాబు వంగర పోలీసులకు పిర్యాదు చేసాడు. చీటింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దివ్య తెలిపారు.

# నూతన తహసిల్దార్ కు ఘన సన్మానం

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్: కాల్వ శ్రీరాంపూర్ మండల నూతన తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎండి వకీల్ ను గురువారం మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి తహసిల్దార్ ఎండి వకీల్ తో పాటు డిప్యూటీ తహసిల్దార్ గర్రెపల్లి శంకర్ లను శాల్వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు , గోనే శ్యామ్, బుర్ర మంగ సదానందం కాసం శ్రీని వాస్ రెడ్డి, కొనకటి మల్లారెడ్డి, మాజీ ఎంపిటీసీలు కొల్లూరి రమాదేవి రాజమల్లు, కదురు మానస సతీష్, ఆడెపు రాజు,మాజీ ఉపసర్పంచ్ సుదాటి కరుణాకర్ రావు తదితరులు ఉన్నారు.



# నైట్ హాల్ట్ బస్సు పునరుద్ధరణకు కృషి చేసిన.. ఎమ్మెల్యే విజయ్



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**
గోదావరిఖని బస్ డిపోకు చెందిన పెద్దపల్లి కాల్వ శ్రీరాంపూర్ నైట్ హాల్ట్ బస్సు సుమారు పది నెలల నుండి బంద్ కావడం జరిగినది. దీనివలన కాల్వ శ్రీరాంపూర్ నుండి కునారం వెన్నంపల్లి జాఫర్ ఖాన్ పేట్ గ్రామాల ప్రజలు ఉదయం లేదా రాత్రి ఏడు దాటిన తర్వాత బస్సులు లేక నాన ఇబ్బందులకు గురికావాల్సి వచ్చిందని ఆయా గ్రామాల ప్రజలు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు కు వివరించగా గోదావరిఖని డిపో మేనేజర్ తో చరవాణిలో మాట్లాడగా బుధవారం రాత్రి నుండి శ్రీరాంపూర్ కు ఆర్టీసీ అధికారులు బస్సులు వేయడం జరిగింది. బస్సును పునరుద్దించడానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ టి పి సి కృష్ణానగర్ లో చోరీ..

### బంగారం నగదు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్ టి పి సి కృష్ణ నగర్ లో హరి ప్రసాద్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో చొరబడి నగదు బంగారం దోచుకున్నారు. ఎన్టిపిసి . ఎస్సై సతీష్ తెలిపిన వివరాల ప్రకారం తులసి హరి ప్రసాద్ రావు అతని కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లోకి ప్రవేశించి 9-తులాల బంగారు ఆభరణాలు, ఒక కిలో వెండి ఆభరణాలు మరియు నగదు %=o%. 1,50,000/- దొంగలించుకొని వెళ్లారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. క్లూస్ టీం పోలీస్ జాగిలాలు తీసుకొచ్చి సంఘటన వివరాలు సేకరిస్తున్నారు.

# టీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షున్ని పరామర్శించిన తెరాస జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -19(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండల కేంద్రం లో టీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షులు ఎం డీ నవాజ్ తాత నజీర్ గుండెపోటుతో మరణించడం తో వారి కుటుంబ సభ్యులను రాజన్న సిరిసిల్ల జిల్లా బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య స్థానిక తెరాస నాయకుల తో కలసి పరామర్శించారు.వారి కుటుంబం కు ప్రగాఢ సానుభూతి ని తెలిపారు.నజీర్ చిత్రపటం వద్ద నివాళులర్పించి నజీర్ మృతికి కారణాలను తెలుసుకున్నారు.గుండెపోటు తో మృతి చెందడం బాధాకరమని అన్నారువారి వెంట మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య టీ ఆర్ ఎస్ నాయకులు ఆనందరావు ,ఎం డీ జాహింగిర్ ,సుంచు గణేష్ ,బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా బద్దీపడిగే నందు తదితరులు ఉన్నారు

# బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికమైన చర్య



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్ )**
తెలంగాణ రైతాంగం 'చలో ప్రగతి భవన్' కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ముస్తాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామిలను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజా సామిక చర్యని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య.అన్నారు. రైతాంగ సమస్యల పట్ల పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండించారు. ముస్తాబాద్ తెరాస నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడంతో పోలీస్ స్టేషన్ కు వచ్చి వారిని పరామర్శించారు . పోలీస్‌స్టేషన్‌లోనిర్బంధించడం హేయమైన చర్య అని వారు పేర్కొన్నారు.ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు: ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామి కమని పేర్కొన్నారు.అరెస్టులు, జైలు జీవితాలు, దాడులు తమకు కొత్తకాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అడుగడుగునా వీటిని ఎదుర్కొన్నామని గుర్తు చేశారు. అప్పటి నయవంచన కాంగ్రెస్ ప్రభుత్వం నానా కష్టాలు పెట్టినా పోరాటంతో స్వరాష్ట్రం సాధించుకున్నామని చెప్పారు. పదేళ్లు తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిపిందని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ను మాటలతో మభ్య పెట్టి కాలం వెళ్ళదిస్తుంది అని ప్రజలు, రైతులు గమనిస్తున్నారని అన్నారుఅజ్ఞానపు కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు చివరి క్షణం వరకు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు రైతులకు రుణమాఫీ చేసి, అందరికీ రైతు భరోసా ఇవ్వకుంటే కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని కౌన్సిలర్ ఉషారాణి స్పష్టం చేశారు. గురువారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా వార్డు కార్యాలయం వద్ద పొదుపు సంఘం మహిళలు, శానిటేషన్ స్లీపర్ లకు నూతన పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. పోటీలలో గెలుపొందిన వారిని కౌన్సిలర్ సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరామ్, వార్డు ఆఫీసర్ మంజుల, మహమ్మద్, మాణిక్యం, సూపర్వైజర్లు ఆర్పీ సోనీ, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -19(అక్షరం న్యూస్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి ఆరోగ్య నిమిత్తం ఆపరేషన్ కావడం తో రాజన్న సిరిసిల్ల జిల్లా తెరాస అధ్యక్షులు తోట ఆగయ్య గురువారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిలు తెలుసుకున్నారు వారి వెంట మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య బీ ఆర్ఎస్ నాయకులు ఆనందరావు , సుంచు గణేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా బద్దిపడినందు ఉన్నారు

# బీజేఎంసీ ఏడవ డివిజన్లో అభివృద్ధికి చొరవ

### - కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏడవ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం డివిజన్లోని నర్సారెడ్డి కాలనీ, రాధానగర్ ఫేస్ 2 లో రూ.30 లక్షల నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జానీ మాస్టర్‌ను గోవాలో పట్టుకున్న సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 19 / అక్షరం న్యూస్ :**
మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులకు గురి చేశాడని ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అలియాస్ షేక్ జానీ భాషను గురువారం సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. వివరాల ప్రకారం.. మహిళా కొరియోగ్రాఫర్ పై ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చెన్నై, ముంబై, హైదరాబాద్‌తో ఇతర నగరాల్లో అవుట్ డోర్‌లో షూటింగ్ చేస్తున్న సమయంలో, నార్సింగిలోని ఆయన ఇంట్లో తనపై లైంగిక వేధింపులకు పాల్పడటంతో పాటు దాడులకు పాల్పడ్డాడని ఓ మహిళా డాన్సర్ ఇటీవలే రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జీరో ఎఫ్ ఐఆర్ నమోదు చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కు కేసును బదలాయించారు. అందులో భాగంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు బాధితురాలి వద్ద నుంచి వాంగ్మూలాన్ని రికార్డు చేసి జానీ మాస్టర్ కోసం వెతకడం ప్రారంభించారు. అందులో భాగంగా సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు జానీ మాస్టర్‌ను గోవాలో అదుపులోకి తీసుకున్నారు. దీంతో పాటు కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు నమోదు అయి విచారణ ప్రారంభమైన నేపథ్యంలో జానీ మాస్టర్ భార్య అయేషా నార్సింగి పోలీస్ స్టేషన్ కు వచ్చి పోలీసులతో వాగ్వాదానికి దిగింది. దీంతో ఆమెను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# సిబిఐటి సహాయ ఆచార్యునికి జేఎన్టీయూ నుంచి కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్‌లో డాక్టరేట్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / సెప్టెంబర్ 19 / అక్షరం న్యూస్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి.వసంత్ సేనకు ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జెఎన్‌టియుహెచ్) నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. వసంత్ సేన జేఎన్టీయూ హైదరాబాద్ ప్రొఫెసర్, పరీక్షల అదనపు కంట్రోలర్ పి. సమ్మూలాల్ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు. తన పరిశోధనలో "స్మార్ట్ వాటర్ గ్రిడ్‌లో డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి లీకేజ్ డిటెక్షన్ లోకలైజేషన్, వినియోగానికి గ్రాఫ్-ఆధారిత ప్రిడిక్షన్ మోడల్" ని అభివృధ్ధి చేశారు. తన అకడమిక్ సాధనలను కొనసాగిస్తూ, ఆయన ఇప్పుడు తన పిహెచ్‌డిని విజయవంతంగా పూర్తి చేయటం పట్ల జేఎన్టీయూ హైదరాబాద్‌లోని కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది, సీబీఐటీ ఎఐ, డిఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.రాధిక, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.నరసింహులు సహచరులు అభినందిచారు.



# ఇందిరా మహిళా శక్తి పథకాల అమలులో నిర్లక్ష్యం వహించరాదు



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్19(అక్షరం న్యూస్ )**
ఇందిరా మహిళా శక్తి పథకాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని డిపియంలు వెంకటేష్. శ్రీనివాసులు సూచించారు. గురువారం శ్రీ శక్తి భవనం. తెలకపల్లి యందు రెండవ కార్యవర్గ మండల మహిళా సమాఖ్య సమావేశము జరిగినది ఈ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతు. ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 14 పథకాలను అమలు చేయుటలో నిర్లక్ష్యం వహించరాదు అని తెలియజేయడం జరిగింది 1) న్యూ ఎంటర్ప్రైజెస్ 2).స్కూలు పిల్లలకు స్టిచ్చింగ్ సెంటర్ 3).మిల్చి అనిమల్స్ డైరీ 4).బ్యాక్ అండ్ పౌల్ట్రీ కోళ్ల పెంపకం 5).మదర్ యూనిట్ (చిన్న కోడి పిల్లల పెంపకం).6). మొబైల్ ద్వారా ఫిష్ డీటెయిల్స్ షాపు.7) మిల్క్ పార్లర్ 8).మీసేవ 9). ఈవెంట్ మేనేజ్మెంట్ 10.మండల స్థాయిలో క్యాంటీన్ 11).సోలార్ యూనిట్ 12 .ప్లాస్టిక్ వేస్టేజీ సెంటర్ 13).ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 14.కస్టమర్ హైరింగ్ సెంటర్ (ట్రాక్టర్ సహాయంతో). ఈ పైన తెలిపిన పథకాలు అన్ని అమలు చేయాలని వివరించటం జరిగింది తర్వాత సామాజిక పెట్టుబడి నిధి శ్రీనిధి రుణాల రికవరీ తీసుకున్న బ్యాంకు రుణాల రికవరీ అంతర్గత అప్పు రికవరీ ముఖ్యంగా ప్రతి స్వయం సహాయక సంఘం ప్రతినెల క్రమం తప్పకుండా పంచ సూత్రాలు పాటిస్తూ పొదుపులు చెల్లించేలా చూడాలి బ్యాంక్ అప్పు రికవరీ చెల్లిస్తూ ఉండాలి.

తిరిగి పుస్తక నిర్వహణ తనిఖీ చేస్తూ ఉండాలని సిసి లకు ఆదేశించడం జరిగింది మరియు శ్రీనిధి రికవరీ 50% ఈనెల చేయాలని వచ్చే నెలలో మరియు 50% పూర్తిచేసి 100% పూర్తి చేయాలని ఈ గ్రామ సంఘం యొక్క అధ్యక్షురాలకు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఉపాధ్యక్షులు బాలచమ్మ సహాయ కార్యదర్శి గాయత్రి మరియు ఏపిఎం నిరంజన్ సీసీలు సుజాత సుగుణయ్య నరసింహ నిరంజన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు. పర్వీన్ బేగం మంజుల రమాదేవి నారాయణమ్మ రజిత శివ లతా అరేనమ్మ వాణి నాగమ్మ దీపిక రాములమ్మ చంద్రకళ మహేశ్వరి శిరీష కంప్యూటర్ ఆపరేటర్ శైలజ అటెండర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు ప్రతి గ్రామ సంఘం నుంచి అధ్యక్షురాలు హాజరు కావడం జరిగింది 32 గ్రామ సంఘాలకు 24 గ్రామ సంఘాల అధ్యక్షులు హాజరు కావడం జరిగింది ఈ సమావేశంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా 14 పథకాలను అమలు చేయుటలో నిర్లక్ష్యం వహించరాదు అని తెలియజేయడం జరిగింది 1) న్యూ ఎంటర్ప్రైజెస్ 2).స్కూలు పిల్లలకు స్టిచ్చింగ్ సెంటర్ 3).మిల్చి అనిమల్స్ డైరీ 4).బ్యాక్ అండ్ పౌల్ట్రీ కోళ్ల పెంపకం 5).మదర్ యూనిట్ (చిన్న కోడి పిల్లల పెంపకం).6). మొబైల్ ద్వారా ఫిష్ డీటెయిల్స్ షాపు.7) మిల్క్ పార్లర్ 8).మీసేవ 9). ఈవెంట్ మేనేజ్మెంట్ 10.మండల స్థాయిలో క్యాంటీన్ 11).సోలార్ యూనిట్ 12 .ప్లాస్టిక్ వేస్టేజీ సెంటర్ 13).ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ 14.కస్టమర్ హైరింగ్ సెంటర్ (ట్రాక్టర్ సహాయంతో). ఈ పైన తెలిపిన పథకాలు అన్ని అమలు చేయాలని వివరించటం జరిగింది తర్వాత సామాజిక పెట్టుబడి నిధి శ్రీనిధి రుణాల రికవరీ తీసుకున్న బ్యాంకు రుణాల రికవరీ అంతర్గత అప్పు రికవరీ ముఖ్యంగా ప్రతి స్వయం సహాయక సంఘం ప్రతినెల క్రమం తప్పకుండా పంచ సూత్రాలు పాటిస్తూ పొదుపులు చెల్లించేలా చూడాలి బ్యాంక్ అప్పు రికవరీ చెల్లిస్తూ ఉండాలి తిరిగి పుస్తక నిర్వహణ తనిఖీ చేస్తూ ఉండాలని సిసి లకు ఆదేశించడం జరిగింది మరియు శ్రీనిధి రికవరీ 50% ఈనెల చేయాలని వచ్చే నెలలో మరియు 50% పూర్తిచేసి 100% పూర్తి చేయాలని ఈ గ్రామ సంఘం యొక్క అధ్యక్షురాలకు చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఉపాధ్యక్షులు బాలచమ్మ సహాయ కార్యదర్శి గాయత్రి మరియు ఏపిఎం నిరంజన్ సీసీలు సుజాత సుగుణయ్య నరసింహ నిరంజన్ గ్రామ సంఘం అధ్యక్షురాలు. పర్వీన్ బేగం మంజుల రమాదేవి నారాయణమ్మ రజిత శివ లతా అరేనమ్మ వాణి నాగమ్మ దీపిక రాములమ్మ చంద్రకళ మహేశ్వరి శిరీష కంప్యూటర్ ఆపరేటర్ శైలజ అటెండర్ లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆత్మీయ సన్మానం...



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
లిరామగుండం: తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఇటీవల ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆత్మీయంగా సన్మానించారు. ఈ మేరకు హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో గురువారం జరిగిన వివిధ కులాల ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో కీలకమైన పదవిని వరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి అని పేర్కొన్నారు. అన్ని వర్గాలతో... అందరితో ఆత్మీయంగా కలిసి ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రం లోని ప్రజలు ఆశించిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పదేళ్ల గడీల పాలన నుంచి స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీ చేతికి ప్రజలు పరిపాలన వ్యవస్థ ను అవకాశాన్ని ఇచ్చారన్నారు. ఇదే క్రమంలో ప్రజలు ఆశించిన మేరకు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్టీని ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచడంలో మహేష్ కుమార్ గౌడ్ అనుభవమున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు తోపాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా గోదావరిఖనిలో భారీ ఊరేగింపు





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మహ్మద్ ప్రవక్త సల్లెవలె వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ – ఉన్ – నబీ పండుగ సందర్భంగా తన్ జిమ్ అహెలె సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10గంటలకు గోదావరిఖని గాంధీనగర్ లో నురానిమదర్సా నుంచి గాంధీనగర్, కళ్యాణ్ నగర్, రీగల్ షూ మార్ట్ మీదుగా చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు జెండాలు ధరించి నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో జరిగిన సమావేశంలో మదీన మజీద్ మౌలానమహ్మద్ షహదత్ హుస్సేన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఐకమత్యం, సోదర భావం,ధర్మ మార్గంలో నడవడం, జీవన విధానంపై చేసిన మార్గదర్శనం ప్రపంచానికే ఆదర్శంగానిలిచాయన్నారు. తన్జమ్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ హుస్సేన్ చిస్తి మాట్లాడుతూ ప్రవక్తచూపిన మార్గంలో నడవాలని, ప్రవక్త ఒక్క ముస్లీంలకే కాదు ఆయన ప్రపంచం మొత్తానికిఆదర్శ ప్రాయంగా నిలిచారని చెప్పారు. అలాగే తన్జమ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హబీబ్ మాట్లాడుతూ ప్రవక్త అనంత కరుణామయుడని, విశ్వశాంతి నిమిత్తం అల్లాహ్ ప్రవక్తను ఆఖరి ప్రవక్తగా ఎంపిక చేసినట్టు చెప్పారు. తబీమ్ అధ్యక్షులు సయ్యద్ హబీబ్నాయకత్వంలో ప్రధాన కార్యదర్శి మహ్మద్ హుస్సేన్ చిస్తి ఆధ్వర్యంలో ఈ ఊరేగింపుఘనంగా జరిగిందిాఈ కార్యక్రమాల్లో తన్ జిమ్ గౌరవ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్, షేక్ హాజి అలీ,ఉపాధ్యక్షులు, న్యాయవాది ఉమర్, గులాం సాబ్రి, కోశాధికారి మహ్మద్ మున్వర్, సంయుక్త కార్యదర్శులు గౌస్ బేగ్, కలీం సాబ్రి, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫిక్, నాయకులు నాజీమోద్దీన్ావివిధ మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, సయ్యద్ జానీ, ఖాసీం, హబీబ్ బేగ్, సర్వర్ హుస్సేన్, మౌలానా బద్రోద్దీన్, మౌలానా హబీబుల్ రహమాన్, మౌలానా అక్బర్, మీర్ జాకీర్, లియాఖత్ అలీబేగ్, మొబిన్, గౌస్, అస్లాం, ఫురా?న్, అజ్మత్ బేగ్, సర్దార్, బాజీ, ఆగ్ర తాజ్, ఫయాజ్, మొయిన్, ఖాజా హుస్సేన్, ఖాజా గయాసోద్దీన్, మహ్మద్ అఫ్రిద్ చిస్తి పాల్గొన్నారు.

## 39 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 19:**
వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై మండలంలోని నిడిగొండ వద్ద అశరీల్యాండ్ వాహనంలో ఆక్రమంగా తరలిస్తున్న 39 క్వింటాళ్ల రేషన్ బియ్యంను పోలీసులు గురువారం పట్టుకున్నారు. బియ్యంతో సహ వాహనంను పోలీస్ స్టేషన్కు తరలించారు. బియ్యం తరలిస్తున్న సిద్ధిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం అంతాయగూడెం గ్రామానికి చెందిన నల్ల కనక రాజు, వాహనం డ్రైవర్ చంటి అలియాస్ శివను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు. బియ్యం పట్టుకున్న వారిలో కానిస్టేబుళ్లు శ్రీనివాస్, కుమారస్వామి ఉన్నారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ధన్యవాదాలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదలకు రూ.. 500లకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ అందజేసే క్రమంలో గురువారం స్థానిక రెండో డివిజన్ లోని పీకే రామయ్య కాలని,ఇందిరమ్మ కాలని గల అర్హులైన నిరుపేదలకు మహాలక్ష్మీ పథకానికి అర్హులుగా ఎంపిక కాబడిన మహిళా లకు అర్హత పత్రాలను పీకే రామయ్యా కాలని రేషన్ డీలర్ వసంత, మరియు పీకే రామయ్యా కాలని ఆ గిదా రాణి ఆధ్వర్యంలో పత్రాలను అందజేశారు.ఇచ్చిన మాటకు కట్టుబడి అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాకప్రజాపాలన కొనసాగిస్తున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు రెండో డివిజన్ ప్రజల పక్షాన మడిపల్లి మల్లేష్ హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపారు

## వరి పంట కు అగ్గి తెగులు నివారణకు చర్యలు

### .... జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి



**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**
మారిన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వరి పంటను ఆశించే అగ్గి తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గురించి పెద్దపల్లి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి ఆదిరెడ్డి రైతుల కుప్పలు సూచనలు చేశారు. పెద్దపెల్లి మండలంలోని పలు గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారి .డి .ఆదిరెడ్డి ,సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి ఆలివేణి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పర్యటించగా అక్కడక్కడ రైతులు తమ వరి పొలాలలో బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లు ఆశించిందని తెలుపగా వారికి బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్లు నివారణకు పలు సూచనలు తెలియజేసినారు.రాష్ట్రవ్యాప్తంగా అధిక గాలులు వీచడం మరియు వర్షాలు పడడం వలన వరి పంట పసుపు రంగుకు మారడం మరియు కొనల నుండి తెల్లటి చారలు ఏర్పడటం గమనించడమైనది. ఇలాంటి పరిస్థితులలో రైతులు ఆందోళన చెందకుండా వర్షాలు తగ్గిన తర్వాత పైపాటుగా ఎరువులు వేసినట్లయితే పంట ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంది. అలాగే తెగుళ్ల లక్షణాలు తొలి దశలో గుర్తిస్తే నత్రజని ఎరువును తాత్కాలికంగా ఆపాలి. పంట అంకుర దశకు చేరని పొలాలలో పైపాటుగా నత్రజని మరియు పొటాష్ ఎరువును వేసుకోవాలి.బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాప్తిని నివారించడానికి కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రాములుం స్టెప్టోమైసిన్ సల్ఫేట్ 60 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలి . తగ్గనియెడల రెండవ దఫాగా హెక్సా క్లోనజోల్ ం ప్లాంటోమైసిన్ పిచికారి చేయాలి. ఆఖరి దఫాగా పొటాష్ ఎరువులను వెయ్యాలి అలాగే కాపర్ శిలీంద్ర నాశనులను పూత దశలో ఉన్న వరి పంటలో పిచికారి చేయరాదు. రైతులు ఆందోళన చెందకుండా పైన తెలిపిన మందులను పిచికారి చేసుకొని ఈ తెగుళ్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చు. జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి సూచించారు.

## కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ సస్పెన్షన్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 19:**
మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చీమలపాటి రవిందర్ సస్పెండ్ చేస్తు డిఎస్ వో రాజేందర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పీఏసీఎస్ లో పని చేసి సస్పెన్షన్ కు గు రైన సిఇవో వంగ శ్రీనివాస్ తో కలిసి చైర్మన్ చీమలపాటి రవిందర్ పీఏసీఎస్ చెందిన రూ.17 లక్షల 25 వేలు దుర్వి నియోగం చేసినట్లు విచారణలో నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కోన్నారు. కంచనపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ సభ్యుడు రాపోలు రామ్మూర్తి పిర్యాదు మేరకు నిర్వహించిన విచారణలో నిధులు దుర్వినియోగం అయి నట్లు నిర్ధారణయిందని అధికారులు స్పష్టం



## 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

### .... జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ -19: అక్షరం న్యూస్**
మంథని మండలం నాగారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు.బుధవారం అర్థరాత్రి సమయంలో సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయ ఓఎస్డి ప్రభాకర్ రెడ్డి పక్కా సమాచారంతో మంథని మండలం నాగారం గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, మంథని మండలం నాగారం గ్రామంలో మిని డిసిఏం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం, మినీ డీసీఎం వ్యాన్ లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఫీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ మంతనికి తరలించామని, డీసీఎం వ్యాన్ ను మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు. వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వీటి విలువ 2.78 లక్షల విలువ ఉంటుందనీ తెలిపారు.ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు

## భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సర్వే నిర్వహించి నెల రోజులలో భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

సింగరేణి బుధవారం పేట భూసేకరణ సమస్యపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్- 19 అక్షరం న్యూస్**

సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎస్జీటీ. ఉపాధ్యాయులను రిలీవ్ (విడుదల )చేయండి. ఎస్.టి.యు. డిమాండ్.



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్ )**

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) సంఘ ఉపాధ్యాయులు గురువారం రోజు తెలకపల్లి మండలం లోని గౌరెడ్డిపల్లి, లక్నారం,గోలగుండం, పెద్దూరు,ఆలేరు,బొప్పల్లి , పెద్దపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత ,ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకుంటూ సభ్యత్వాలను చేయించడం జరిగినది. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు మాట్లాడుతూ వివిధ మండలాలలోని ఖాళీలలో వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి,గత మూడు నెలల ముందు పోస్టింగ్ పొంది,బదిలీలలో ఆగిపోయి ఉన్న ఎస్.జి.టి ఉపాధ్యాయులను ఆస్థానాల నుండి రిలీవ్ (విడుదల)చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డి.ఏ లను వెంటనే విడుదల చేసి,పిఆర్సి నివేదికను తెప్పించాలనన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీము ను పునరుద్ధరించాలనిన్నారు. 317 జీవో బాధితుల కు సత్వరం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ రఘురాం రెడ్డి, మండల అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జాంగిర్ పాషా, జిల్లా కౌన్సిలర్స్ బి.విష్ణు, విజయ్ కుమార్ తదితరులు సంఘ సభ్యత్వ ప్రచారంలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ప్రజల సహకారం కావాలి ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామ సచివాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన మౌలిక వసతుల కోసం చర్చ ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి ఆలోచన విధానంతో ప్రజల సమన్వయంతో గ్రామానికి ఎలాంటి వసతులు కావాలి దానిపై ఎలా ముందుకు వెళ్లాలని గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకోవడం ఒక గ్రామ అభివృద్ధికి సువర్ణ అవకాశం అని తప్పకుండా గ్రామంలో ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు మా వంతు తప్పకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా బతుకమ్మ గ్రౌండ్ నుండి ఊరగుంట చెరువు పైనుండి చిన్న కొమిర రోడ్ వరకు తారు రోడ్డు నిర్మాణం చేయడం కోసం తీర్మానం చేయడం జరిగిందని అదేవిధంగా ఇంకా గ్రామంలో చాలా రోడ్డు నిర్మాణం కోసం తీర్మానం చేయడం జరిగిందని వాటిని కూడా నిర్మాణం చేపడతామని అదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం కూడా చేస్తామని అదేవిధంగా గ్రామంలో అనేక మైనటువంటి మౌలికమైన వసతులు కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ కారోబారి పోలోజు సత్యనారాయణ. మాజీ సర్పంచులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి జక్కుల వెంకటస్వామి మాజీ ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి కొత్త రెడ్డి రాజిరెడ్డి అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు సెనవేనా సరోజన పల్లెర్ల శ్రీలత సి ఏ పద్మలత ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ తోటపల్లి రాజకుమార్ ఆశ కార్యకర్తల తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మాజీ రైల్వే ఉద్యోగి హత్య

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ రైల్వే ఉద్యోగి హత్యకు గురైన సంఘటన పెద్దపల్లి జిల్లా కొత్తపల్లి, కొలనూరు గ్రామాల మధ్య గల రహదారిపై చోటుచేసుకుంది. గురువారం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కలవీన రాజేశం ను తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు సమాచారం. గ్రామస్తుల సమాచారం మేరకు పెద్దపల్లి ఏసీపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్, ఎస్ఐ లక్ష్మణరావు లు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు కుమారుడు సాయి కృష్ణ కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ. రెండు గ్రామాల మధ్య గల రహదారిపై హత్య జరగడం సంచలనంగా మారింది. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.



# 200 కోట్ల తో మండలాన్ని ఒక ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం - మూల ప్రేమ్ సాగర్ రెడ్డి





**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామం ఊర చెరువు మీద నుండి. బిమరపల్లి గ్రామంలోని చిన్న కొమిర గ్రామ రోడ్డు వరకు చెరువు పై ఉన్న ఇరువైపులా చెట్లను తన సొంత ఖర్చుతో తొలగించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రెండు గ్రామాలను జోడు గుర్రాల లాగా మండలంలోని ఒక ఆదర్శవంత గ్రామాలుగా తీర్చిదిద్దామని అదేవిధంగా గత పాలకుల హాయంలో మండలానికి తీరని అన్యాయం చేశారని ఎక్కడ ఎన్ని సమస్యలు ఉన్నాయో ఎలాంటి అభివృద్ధి చేయాలో ఎమ్మెల్యే విజయ రమణ రావు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని దానికి అభివృద్ధి దాత ఎమ్మెల్యే స్పందిస్తూ ఓదెల మండల అభివృద్ధికి 200 కోట్ల.కేటాయిస్తాం అన్నాడని 200 కోట్లతో జిల్లాలోనే నెంబర్ వన్ మండలం గా. దర్శవంతమైన మండలంగా అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చారని అదేవిధంగా ఈ చెరువు పై నుండి త్వరలోనే బీట్ రోడ్డు నిర్మాణం చేస్తామని అదేవిధంగా ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మండలంలోని 22 గ్రామాల లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పొత్కపల్లి గ్రామంలో రోడ్లు కుమ్మరి కులాస్తుల కమ్యూనిటీ భవనం ఓదెల మండల కేంద్రంలో పెరక కమ్యూనిటీ భవనం అభివృద్ధి అదేవిధంగా మున్నూరు కాపు సంఘం భవనము తారకరామ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ ఆలు అదేవిధంగా గూడెం గ్రామంలో బీరన్న గుడి నిర్మాణం అంతర్గత రోడ్ల నిర్మాణం అదేవిధంగా వివిధ గ్రామాలలో ఎక్కడైతే సమస్య ఉందో అక్కడ గుర్తించి అంతర్గత రోడ్డు నిర్మాణం గానీ దానికి కావలసిన మౌలికమైన వసతులు నిర్మాణం చేయడం ప్రతి గ్రామానికి అన్ని అంగుళాలతో రోడ్లు నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చేయంతోతుందని దానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ సహకారంతో గ్రామాల అభివృద్ధి తో ముందుకు తీసుకెళ్తామని అన్నారు గ్రామాల అభివృద్ధి. దాత ఎమ్మెల్యే విజయరామనకు మా మండలం ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త రాపర్తి మల్లేష్ గౌడ్ నీటి సంఘం మాజీ చైర్మన్ కొత్తిరెడ్డి రాజిరెడ్డి మాజీ సర్పంచ్ జక్కుల వెంకటస్వామి రంగు మల్లేష్ గౌడ్ గోలి నాగరాజు రెడ్డి పలకల కొమాల్ రెడ్డి మిట్టపల్లి కొమురయ్య మిట్టపల్లి సారయ్య గజ్జల రాజేశం పబ్బ రాములు తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ సభ్యత్వం ద్వారా రామగుండంలో బలమైన శక్తి గా పార్టీ గా నిలుపుదాం

### - బీజేపీ నాయకులతో, కార్యకర్తలతో కందుల సంధ్యారాణి




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ ప్రచారం సంబంధిత అంతర్గత సమావేశం గురువారం గోదావరిఖని లో బిజెపి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సభ్యత్వ ప్రముఖ్ క్యాతం వెంకటరమణ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సభ్యత్వ ప్రాజెక్ట్‌ను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజల మధ్యకు పార్టీ ఉధృతంగా చేరి, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడం అవసరం. పార్లిమెంట్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ కి పెద్ద ఎత్తున ఓట్లు వేయడం వల్ల ప్రజల్లో బీజేపీ కి ఎంత ఆదరణ పెరిగిందో తెలిసింది. ఆ ఆదరణ ను సభ్యత్వ రూపంలో చేర్పించడం ద్వారా బీజేపీ పథకాలు, పోరాటాలు ప్రతి గడపకు చేరుతాయి. పార్టీకి కొత్త సభ్యుల చేరికలను పెంచడం ద్వారా రామగుండంలో బీజేపీ మరింత బలపడాలని ఆశిస్తోంది. ఈ కార్యక్రమంలో, కొత్త సభ్యులను ఆకర్షించడానికి ప్రత్యేక పథకాలు, ప్రచార వ్యూహాలను అమలు చేయడం ముఖ్యంగా యువత మరియు మహిళలను లక్ష్యంగా చేసుకుని కార్యక్రమాలు నిర్వహించాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, నవీన్ గౌడ్, నాయకులు సీనియర్ నాయకులు పంగ రవి, ఇప్ప నరసింహులు, అందె రాజ్ కుమార్, బొడ్డుపల్లి రంజిత్, మచ్చ విశ్వాస్, ప్రవీణ్, బియ్యల మహేందర్, గజ్జెల భాస్కర్, దాసరి సుమలత, రెవెల్లి పద్మ, స్వప్న మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోకో...

### కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనంలి





**జ్యోతి నగర్ సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

. ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై ఢిల్లీ బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీవింధర్ సింగ్, శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ నాలుక కోస్తామని చంపుతామని చేసినటువంటి వ్యాఖ్యాలను ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రాజీవ్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అగ్రనేత ప్రజా సమస్యలే గేయంగా పనిచేస్తూ జో డోయాత్ర ద్వారా దేశమంత పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాహుల్ గాంధీ, గారి పైన చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు రాహుల్ గాంధీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని పార్టీల మన్ననలు పొందుతున్నాడు అలాంటి నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకునే ప్రసక్తే లేదని బిజెపి నాయకుల ఆఫీసులను ముట్టడిస్తామని అని హెచ్చరించడం జరిగింది. ప్రతిపక్ష నేతగా 10 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలె పనిచేసి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునివ్వడం జరిగింది అంతేకాకుండా తీవ్ర వ్యాఖ్యలు చేసినటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని దీనికి బాధ్యత వహిస్తూ హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని తెలియజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాలు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముగిసిన విద్యుత్ వినియోగదారుల సదస్సు

### హాజరైన చైర్ పర్సన్ ఎస్వీ వేణుగోపాల చారి



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఎన్పీడీసీఎల్ సబ్ డివిజన్ పరిధిలో గురువారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో మండలంలోని వివిధ గ్రామాల విద్యుత్ వినియోగదారుల నుండి పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, వోల్టేజి హెచ్చు తగ్గులు, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, విద్యుత్ వాడకంలో హెచ్చు తగ్గుల బిల్లులు, కేటగిరి మార్పులు, సర్వీసు రద్దు తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు ఫోరంకు 1175 ఫిర్యాదులు అందాయని వాటిలో 630 సమస్యలను పరిష్కరించామని, మిగిలినవి కూడా క్లియర్ చేసే పనిలోనే ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ యన్.వీ వేణుగోపాలచారి తో పాటు మెంబర్స్ కే.రమేష్, ఆర్.చరణ్ దాస్, భీమదేవరపల్లి మండల విద్యుత్ ఏ.ఈ లక్ష్మణ్ నాయక్, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం పినపాక మండల అధ్యక్షులుగా కొంపెల్లి మల్లేష్ గౌడ్...

**ఉపాధ్యక్షులుగా బూర సురేష్ గౌడ్**

**భద్రాద్రికొత్తగూడెం,పినపాక, సెప్టెంబర్19(అక్షరంన్యూస్):** జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్ ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో పినపాక మండలం గోపాలరావు పేట గ్రామంలో జై గౌడ సేన పినపాక మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు గా కొంపెల్లి మల్లేష్ గౌడ్ ను, ఉపాధ్యక్షులు బూర సురేష్ గౌడ్ ను ఎన్నుకున్నారు.జై గౌడ సేన ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాల అధ్యక్షులు బుర్ర సోమేశ్వర్ గౌడ్ పినపాక జై గౌడ సేన మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కు కొంపెల్లి మల్లేష్ గౌడ్, బూర సురేష్ గౌడ్ ల కి నియామక పత్రాలు అందజేసి నూతన అధ్యక్షుడు కొంపల్లి మల్లేష్ గౌడ్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా నక్కల శ్రీనివాస్ గౌడ్ కు బుర్ర సోమేశ్వర్ గౌడ్ నియామక పత్రం అందజేయడం జరిగింది. వారితో పాటు మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా గునిగంటి సమ్మయ్య గౌడ్,గౌరవ సలహాదారుగా కొంపెల్లి నాగేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా బూర సురేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చిర్రా ఉప్పలయ్య గౌడ్ ట్రెజరర్ గా కోల సమ్మయ్య గౌడ్ లను పినపాక మండల కమిటీగా ఎన్నుకోవడం జరిగింది నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూపినపాక మండలంలో ఉన్న గౌడులను సమన్వయం చేసుకొని సంఘం సమస్యలను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గౌడ కులస్తులు పడుతున్న ఇబ్బందులను జిల్లా రాష్ట్రస్థాయి నేతలకు తెలియపరచి సమస్యలను పరిష్కరించే విధంగా తోడ్పడుతానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోపాలరావు పేట గౌడ సంఘం అధ్యక్షుడు పొన్నం వీరయ్య గౌడ్ దొంకెన సాంబశివరావు, చిర్ర రాములు,గోడిశాల చంద్రం గౌడ్ కొంపెల్లి సంతోష్ గౌడ్,కొంపల్లి నాగన్న గౌడ్,జలగం అశోక్ గౌడ్, చిర్ర కుమార్ గౌడ్,రేసు కోటేష్ గౌడ్,జలగం శ్రీను గౌడ్,కొంపెల్లి వెంకటయ్య గౌడ్,కొంపల్లి నాగేశ్వరరావు గౌడ్,జలగం గోపయ గౌడ్,చిర్ర వెంకన్న గౌడ్,గునిగంటి సూరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి కింద పెరటి కోళ్ల పంపిణీ



**ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం లోని స్వశక్తి మహిళలకు. సోనాలి. పెరటి కోళ్ల ఇంటి కింద 800 కోడి పిల్లలు వచ్చినట్టు ఏపీఎం లతమంగేష్కర్ తెలిపారు ఒక్కొక్క సభ్యురాలకు 2300 కు 20 కోడి పిల్లలు ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా జీలకుంట గ్రామానికి చెందిన చర్లపల్లి కవితకు మదర్ యూనిట్ కింద వెయ్యి పెరటి పిల్లలను అందించారు ఈ సందర్భంగా ఏపీఎం లత మంగేశ్వరి. మాట్లాడుతూ ప్రతి మహిళ సంఘాల సభ్యురాలు ఈ స్కీములో చెరి పెరటి కోడి పిల్లలు పెంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టు మహిళలకు ఇందిరా మహిళా శక్తి లో భాగంగా కోడిపిల్ల లను సభ్యులకు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిది ఋణం,గ్రామ సంఘ%శీ% నుండి, సంఘము అప్పు ల ద్వారా పెరటి కోడిపిల్ల లను పెంచడానికి మంచి సువర్ణ అవకాశమని ప్రతి సభ్యురాలు దీన్ని వినియోగించుకొని కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు .అదే విధంగా జిలకుంట గ్రామంలో చర్లపల్లి కవిత కి మదర్ యూనిట్ క్రింద 1000 కొడి పిల్లలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో ఏపిఎం లతా మంగేశ్వరి,సీసీ లు మారెళ్ళ శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి అకౌంటెంట్ భవాని ఆపరేటర్ పవన్ కుమార్,విఓఏ లు,మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాకు సహకరించాలి-ఎంపీడీవో వీరేశం



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో 2024 ముసాయిదా ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలని ఎంపీడీవో వీరేశం సూచించారు. గురువారం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ ఓటర్ జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఓటర్ జాబితా సిద్ధం చేసి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈనెల 21 వరకు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను తెలియజేయాలని, గ్రామీణ ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఈ మేరకు ఓటర్ జాబితా పై రాజకీయ నాయకులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి, సిపిఐ నాయకులు ఆదరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి మహేష్ కుమార్ గౌడ్‌కు సన్మానించిన ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. గురువారం రోజున హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే కాంతారావు శాలువా పుష్పగుచ్ఛం అందించి అభినందించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు అమెరికా పర్యటనలో ఉండి నేరుగా టి పిసిసి అధ్యక్ష్యునికి హైదరాబాద్ లోని అయన నివాసానికి వెళ్లి కలిసి మాట్లాడటం జరిగింది. ఉమ్మడి నిజామాబాద్ కు చెందిన బడుగు బలహీన వర్గాల వారికి కాంగ్రెస్ పార్టీ ఆదిష్టణం టిఫిసిసి అధ్యక్ష్యుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఫిసిసి అధ్యక్ష్యుడు మహేష్ కుమార్ గౌడ్ సహాకారం తో రాష్ట్ర సరిహద్దుకు ఉన్నటువంటి వెనుకబడిన జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు పాటు పడుతనని, నియోజక వర్గం ప్రజల యొక్క సమస్యలను, విద్య, వైద్య రంగాన్ని ముందుకు తీసుకోవెల్లి ప్రజలకు సౌకర్యాలు కల్పించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు యువ నాయకుడు సాయి పటేల్, డో%శీ%గ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు పటేల్, నాగేష్ పటేల్ ఉన్నారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన ఎస్బిఐ డిఆర్ఎమ్



**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార పరపతి సంఘాన్ని ఎస్బిఐ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్యామ్ సోలంకి గురువారం సందర్శించారు. ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘానికి సంబంధించిన కార్యకలాపాలకు గూర్చి వివరించారు. ఈ సందర్భంగా రైతుల వడ్డీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్, ముల్కనూర్ ఎస్బిఐ మేనేజర్ నాగరాజు, సంఘ జనరల్ మేనేజర్ మారుపాటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదుకు బిజెపి శ్రీకారం

**ములుగు/నూగూరు వెంకటాపురం/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:-**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పార్టీ సభ్యులు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ రామెల్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు.మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి బిజెపి శ్రేణులు శ్రీకారం చుట్టారు.గురువారం మండల కేంద్రంలో రాజశే ఖర్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు సభ్యత్వాన్ని అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ..దేశం లోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన రాజకీయ పార్టీగా బిజెపి మొదటి స్థానంలో ఉందన్నారు. గతంలో కంటే ఎక్కువ సభ్యత్వాలు నమోదు చేయటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చిట్టెం ఈశ్వర రావు, మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్,యువమోర్చానాయకులు శ్రీ కిషన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో మానవ హక్కులు చట్టాలపై శిక్షణ ..

### ముఖ్యఅతిథిగా హాజరై వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల వ్యవసాయ మార్కెట్ ఎదురుగా హ్యూమన్ రైట్స్ సొసైటీ కార్యాలయం నందు గురువారం మానవ హక్కులు - చట్టాలపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత చట్టాలలో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయని వాటికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చట్టాలకు లోబడి ప్రతి ఒక్కరూ పనిచేయాలని, గ్రామాల్లో ఉన్న ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలని హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు సూచించారు.వివిధ మండలాల నుండి వచ్చిన నూతన సభ్యులకు వారి చేతుల మీదుగా ఐడి కార్డ్స్ అందజేశారు.అనంతరం హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ, బహుజన అభ్యుదయ సేవా సమితి వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం, హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్, బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు ఆదూరి మణి,రాష్ట్ర కన్వీనర్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్ర నాథ్,హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మోదుగు వినోద్ కుమార్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఐలూరి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర కోశాధికారి కువ్వారపు విజయరావు, జిల్లా అధ్యక్షురాలు కరిశ రమణ, ఖమ్మం టౌన్ అధ్యక్షురాలు బొల్లెపోగు ప్రేమ కుమారి,ఖమ్మం రూరల్ అధ్యక్షులు మాగం వెంకటేశ్వర్లు,వైరా మండల అధ్యక్షురాలు బుడిగ సునీత, ఉపాధ్యక్షులు ఇనపనూరి నాగార్జున్, కోశాధికారి ఇనపనూరి వెంకటేశ్వర్లు,కొణిజర్ల మండల అధ్యక్షులు కొమ్ము భద్రయ్య, కొణిజర్ల మండల సెక్రెటరీ గొల్లమందల నాగేశ్వరరావు, బోనకల్ మండల అధ్యక్షులు తాళ్లూరు కిరణ్,ఎర్రుపాలెం మండల అధ్యక్షులు నంద్రు కోటేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల అధ్యక్షురాలు గంజాయి కుమారి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ రోడ్డుకు మరమ్మత్తుల ద్వారా సౌకర్యాలు కల్పించిన సంతోష్ పటేల్



**మద్నూర్ /సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ మండలం గోజే గావ్ గ్రామ పంచాయతీ బిటి రోడ్డు గుంతలు మాయంగా ఏర్పడటం తో ప్రయాణికులకు అనేక ఇబ్బందులు కలుగటం జరుగుతుంది. సోనాల కర్నాల్ నుండి గోజే గావ్ గ్రామం వరకు 2 కిలోమీటర్లు ఉండటం తో బిటి రోడ్డుకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటం తో ఇటు ప్రయాణికులకు, అటు గ్రామస్థులకు పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు గుంతల మూలంగా అనేక ఇబ్బందులు కలుగడం తో పట్టించుకునే వారు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదురుకున్నారు. గ్రామానికి చెందిన సామజిక సేవకుడు మహారాష్ట్ర లోని దెగ్లూర్ తాలూకా ఎర్గి గ్రామ పంచాయతీ యువ సర్పంచ్ సంతోష్ పటేల్, గోజే గావ్ గ్రామ యువకుడు దత్తు రాథోడ్ గ్రామ ప్రజల యొక్క సమస్యలు, రహదారుల యొక్క ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇద్దరు కలిసి గోజెగావ్ గ్రామ రహదారి బాగు కోసం స్వంత డబ్బులతో సుమారు 25 ట్రాక్టర్ల మొరం వేసి గుంతలను చదును చేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా గుంతలను పూడ్చడం జరిగింది. గుంతలు పూడ్చడం తో గ్రామ ప్రజలు, ప్రయాణికులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సంతోష్ పటేల్, దత్తు రాథోడ్ కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామస్థులు మాట్లాడుతూ గోజెగావ్ గ్రామానికి వెళ్ళడానికి గుంతల మూలంగా ప్రయాణికులకు ఆటోలకు అనేక ఇబ్బందులు కలుగడం జరిగిందని తెలిపారు. గుంతలు పెద్దగా ఏర్పడటం వలన ద్విచక్ర వాహనదారులు స్లిప్ అయ్యి పడిపోవడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో వర్షపు నీరు గుంతలలో చేరడం తో ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిన విషయాన్నీ గ్రామస్థులు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం, సామజిక సేవా భాగంగా గ్రామ నవ యువకులు సంతోష్ పటేల్, దత్తు రాథోడ్ రోడ్డుపైన ఉన్నటువంటి గుంతలలో మొరం వేసి గ్రామ రహదారిని మంచిగా చేయడం తో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఇద్దరు యువకులను ప్రత్యక ధన్యవాదములు తెలుపుతూ అభినందించడం జరిగింది. గ్రామ అభివృద్ధి కోసం తమ వంతు మేము ఎల్లప్పుడూ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

# గాంధీభవన్‌కు మంత్రి పొంగులేటి



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
బుధ, శుక్ర వారాల్లో ఎవరైనా ఒక మంత్రి.. గాంధీ భవన్‌లో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్నారు. సదరు మంత్రి.. కార్యకర్తలు, నేతల నుంచి వినతులు స్వీకరించి, పరిష్కరించేందుకు కృషి చేయనున్నారు. ఏ మంత్రి ఏ రోజున అందుబాటులో ఉండాలన్న అంశంపై షెడ్యూల్ రూపొందించాలని గాంధీభవన్ సిబ్బందికి టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. గాంధీభవన్‌లో కార్యకర్తలు, నేతలకు మంత్రి అందుబాటులో ఉండే విధానం.. ఈ శుక్రవారం నుంచే ప్రారంభం కానుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోనే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయంతో పాటు గాంధీభవన్ ప్రాధాన్యతను పెంచేందుకే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజునే.. వారంలో రెండు రోజులు మంత్రులు గాంధీభవన్‌కు రావాలని, నెలలో రెండు సార్లు సీఎం రేవంత్‌రెడ్డి కూడా రావాలని సభా ముఖంగా కోరారు.

## కులగణనపై నీతులు చెప్పొద్దు..

### కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలి.. ప్రభుత్వ విప్?ఆది శ్రీనివాస్




హైదరాబాద్: (అక్షరంన్యూస్)
బీసీల విషయంలో కేటీఆర్? నీతులు చెప్పాల్సిన అవసరం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఇవాళ గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. బీసీ కుల గణనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మా ప్రభుత్వంపై డెడ్‌లైన్ పెట్టేంత సీన్ కేటీఆర్‌కు లేదు. ఇప్పటికే దీనిపై అసెంబ్లీలో తీర్మాణం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వస్తాయి. అంతే చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ పదేళ్లు ఎందుకు చేయలేదు.ఫస్ట్ మీ పార్టీ బీసీలకు వ్యతిరేకి.. బీఆర్ఎస్ ప్రెసిడెంట్, వర్కింగ్‌ప్రెసిడెంట్, ప్రతిపక్ష నేత పదవుల్లో ఒక్కరైనా బీసీ ఉన్నారా.. మూడు పదవులు అయ్యా.. కొడుకేనా.. చిత్తశుద్ధి ఉంటే కేటీఆర్ ఫస్ట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేసి, బీసీ ఇచ్చి, మాట్లాడాలి. ఇప్పటికైనా కేటీఆర్‌సుద్దపూస మాటలు ఆపాలి. బీసీ జనాభా అధికంగా ఉందన్న ఆలోచనతోనే కేసీఆర్ సమగ్ర సర్వే రిపోర్ట్ బయటపెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు సముచిత స్థానం ఇస్తుంది.కాంగ్రెస్ స్వయంగా బీసీకి పార్టీ అధ్యక్షుడి పదవి ఇచ్చింది. మా ప్రభుత్వం బీసీలకు చేస్తున్న పనులకు ఎవరూ శంకించాల్సిన అవసరం లేదు. పదేళ్ల విధ్వంసకర పాలనను గాడిలో పెడుతున్నాం. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నలుగురే కనిపించేవారు, ఇప్పుడు వాళ్లే మీడియా ముందు కనిపిస్తున్నారు. చివరకు మిగిలేది ఆ నలుగురు మాత్రమే. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా జీవో తీసుకువచ్చాం. బీఆర్ఎస్ కేవలం వాళ్లను ఉద్యమంలో వాడుకున్నారని ఆది శ్రీనివాస్? ఫైర్? అయ్యారు.

## వ్యర్థాలను తొలగించేందుకు టెండర్ల ఆహ్వానం

### ఇవాళ్టి నుంచి 27 వరకు బిడ్స్ దాఖలుకు చాన్స్ -23 చోట్ల 262 అక్రమ నిర్మాణాల నేలమట్టం పూర్తి

### అక్రమంగా నిర్మించుకున్నవారే ఖర్చు భరిస్తారా? -హాట్ టాపిక్ గా మారిన వ్యర్థాల తొలగింపు ప్రక్రియ

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
హైదరాబాద్ నగరంలో చెరువులు, నీటి వనరులను సంరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా మరో ముందడుగు వేసింది. వ్యర్థాల తొలగింపుపై ఫోకస్ పెట్టింది. జూలై 19న ఏర్పాటైన హైడ్రా.. ఇప్పటి వరకు 23 ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించింది. ఇక్కడి చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించిన 262 కట్టడాలను నేలమట్టం చేసింది. కూల్చిన వ్యర్థాలను తరలించేందుకు కాంట్రాక్టు సంస్థల నుంచి టెండర్లను ఆహ్వానిస్తోంది. ఆఫ్ లైన్ లో ఇవాళ్టి నుంచి టెండర్ల ప్రక్రియ మొదలైంది. బిడ్ల దాఖలుకు ఈ నెల 27వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. తక్కువకు కోట్ చేసిన వారికి తరలింపు బాధ్యతను అప్పగించే అవకాశం ఉంది. ఖర్చెవరు భరించాలి?..చెరువులు,కుంటల ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో చాలా మంది ఆక్రమించి భారీ భవంతులను నిర్మించుకున్నారు. వాటిని కొత్తగా ఏర్పాటైన హైడ్రా తొలగించింది. భారీ సంఖ్యలో బుల్డోజర్లు, జేసీబీలతో కూల్చివేసింది. జేసీబీలు, బుల్డోజర్ల ఖర్చును ప్రభుత్వం ఇప్పటి వరకు భరించింది. అయితే వ్యర్థాల తొలగింపు ప్రక్రియకు కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది. తప్పు చేసిన వారితోనే డబ్బులు కట్టించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ ఖర్చులను ప్రస్తుతానికి ప్రభుత్వం భరించి తర్వాత ఆక్రమణలకు పాల్పడ్డ వారి నుంచి వసూలు చేస్తుందా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది.



## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య: మంత్రి సీతక్క



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
ాప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలు చర్యలు తీసుకుంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ప్రజాభవన్‌లో విద్యా కమిషన్?చైర్మన్?గా నియమితులైన ఆకునూరి మురళీ మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా ఆమె పూల బొకే అందించి, ఘనంగా సన్మానించారు. సీఎం రేవంత్? రెడ్డి విద్య విధానంలో సమూల మార్పులు తీసుకువస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సీతక్క చర్చించారు.

## గత ప్రభుత్వాలు జమ్ము కాశ్మీర్‌ను దోచుకున్నాయి.. ప్రధాని మోదీ



**శ్రీనగర్:** జమ్ము కాశ్మీర్ లో ప్రజాస్వామ్య బలోపేతానికి ఇక్కడి ప్రజలు చేస్తున్న కృషిని ప్రపంచమంతా చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండో విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు శ్రీనగర్ లో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. గతంలో కాశ్మీర్ ను కాంగ్రెస్, పీడీపీ, ఎన్సీ పార్టీలు దోచుకున్నాయి.గతంలో యువత చేతిలో రాళ్లు, కర్రలు ఉండేవి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రస్తుతం కాశ్మీర్ యువత చేతిలో పెన్నులు, పుస్తకాలు కనిపిస్తున్నాయి. కాశ్మీర్ ప్రజలు మోదీ గ్యారంటీలపై నమ్మకం పెట్టుకున్నారని వెల్లడించారు.

## వచ్చే ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం పక్కా..

### పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..



హైదరాబాద్: (అక్షరంన్యూస్)
ాతెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ ప్రధాని కావడం పక్కా అని అన్నారు.అంకుఠిత దీక్షతో రాహుల్ బడుగు బలహీనవర్గాల కోసం పనిచేస్తున్నారని అన్నారు. తాను రాహుల్ గాంధీ వదిలిన బాణమని, సోనియా, ఖర్గేల సందేశాన్నని అన్నారు. పదేండ్లు బిసిలను అణగదొక్కిన బిఆర్ఎస్ కు మాట్లాడే నైతిక హక్కులేదని అన్నారు. స్థానిక సంస్థల్లో బిసిల వాటా ఇవ్వలేదని, దమ్ముంటే బిఆర్ఎస్ ప్రెసిడెంట్ గా బిసిని చేయలేని సవాల్ విసిరారు.చక్కగా పనిచేసే బండి సంజయ్ ని ప్రెసిడెంట్ పోస్ట్ నుండి తప్పించారని, బీసీ నేత బండి సంజయ్ కు కేంద్రమంత్రి పదవి ఇవ్వకుండా సహాయ మంత్రి ఇస్తారా అని ప్రశ్నించారు. బీసీల విషయంలో రేవంత్ కమిట్మెంట్ గా వున్నారని అన్నారు.కాంగ్రెస్ మూలసూత్రం కూడా అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇవ్వడమేనని అన్నారు.ాసీఎం రేవంత్ సహా కాంగ్రెస్ లో ప్రతిఒక్కరు రాహుల్ సైనికులమేనని స్పష్టం చేశారు. బిసీ కులగణన జరగనిదే స్థానిక సంస్థల ఎన్నికలకు పోకూడదని అనుకున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ దూరదృష్టి ఉన్న నాయకుడని, ఆయనతో కలిసిపనిచేస్తామని అన్నారు. పీసీసీ ఎంపిక విషయంలో పొన్నం, సీతక్కల పేర్లు కూడా వచ్చాయని, కానీ వారిద్దరూ తన పేరు చెప్పడం సంతోషమని అన్నారు.ాప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం పెడ్తే గగ్గోలు పెడుతున్నారని, బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కల అని అన్నారు. విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలు ఎవరు నమ్మరని అన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర కూడా పోషించడం లేదని అన్నారు. కార్యకర్తల ఆకాంక్షలకు అనుగుణంగా ఐదేండ్లపాలన ఉంటుందని అన్నారు.కులాన్ని పక్కన పెట్టి బీసీలుగా ఐక్యం అవ్వాలని, బీసీలుగా ఎదగాలంటే కులాన్ని పక్కన పెట్టాలని పిలుపునిచ్చారు మహేష్ కుమార్ గౌడ్. బీజేపీ దేవుడి పేరిట, మతాల పేరిట ఓట్లు అడిగే పార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ సెంటిమెంట్ రాజకీయం చేస్తుందని,ఈ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలని అన్నారు.



## అక్టోబర్ 2 నుంచి దసరా సెలవులు

హైదరాబాద్: (అక్షరంన్యూస్)
గుడ్ న్యూస్..తెలంగాణ ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించింది. రాష్ట్రంలోని పాఠశాలలకు అక్టోబర్ 2 తేది నుంచి అక్టోబర్ 14వ వేదీ వరకు దసరా సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి కలుపుకొని మొత్తం13 రోజులు అన్ని విద్యాసంస్థలకు సెలవులను ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 15వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభమవుతాయని అధికారులు వెల్లడించారు. జూనియర్ కాలేజీలకు 6 నుంచి 13వ తేదీ వరకు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం.

# ఆఫ్రికాలోకీ జియో ఎంట్రీ? భారత్ వ్యూహామే అక్కడా అమలు?




భారత టెలికాం మార్కెట్‌లో అగ్రగామిగా కొనసాగుతున్న రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో .. ఆఫ్రికాకూ విస్తరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు ఘనాకు చెందిన నెక్స్ట్-జెన్ ఇన్‌ఫ్రాకోతో చేతులు కలపనుంది. రిలయన్స్‌కు చెందిన ర్యాడిసిస్ కార్ప్‌తో ఎన్‌జీఐసీ ఒప్పందం కుదుర్చుకోనుంది. ఘనాలో 5జీ అమలుకు కావాల్సిన మౌలిక వసతలను ఎన్‌జీఐసీ ఏర్పాటు చేయనుంది. అందుకు అవసరమయ్యే పరికరాలు, స్మార్ట్‌ఫోన్లు, అప్లికేషన్లను ర్యాడిసిస్ సమకూర్చనున్నట్లు ఎన్‌జీఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెల్లడించినట్లు బ్లూమ్‌బెర్గ్ తెలిపింది. భారత్‌లో జియో అనుసరించిన వ్యూహాన్నే ఘనాలో అమలు చేయాలని ఎన్‌జీఐసీ భావిస్తున్నట్లు సమాచారం. 2016లో వచ్చిన జియో.. స్వల్ప కాలంలో భారత్‌లో అగ్రగామి టెలికాం ప్రొవైడర్‌గా అవతరించింది. ఉచిత వాయిస్ కాలింగ్, తక్కువ ధరకే డేటా వంటి మార్కెటింగ్ వ్యూహాలతో ప్రత్యర్థి సంస్థలకు చెక్ పెట్టింది. పోటీని తట్టుకునేందుకు వొడాఫోన్, ఐడియా విలీనమయ్యాయి. ప్రస్తుతం దాదాపు 47 కోట్ల సబ్‌స్క్రైబర్లతో జియో తొలిస్థానంలో ఉంది. భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్‌ఐడియా తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నాయి. 5 నిమిషాల ముందూ ట్రైన్ టికెట్ బుక్ చేసుకోవచ్చు.. ఈ ఆప్షన్ గురించి తెలుసా? 2024 చివరి నాటికి ఘనాలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఎన్‌జీఐసీ సన్నాహాలు చేసుకుంటోంది. ధర విషయంలో ఇప్పటి వరకు తమ వ్యూహాలను మాత్రం వెల్లడించలేదు. అయితే, ఆ దేశ సమాచార శాఖ మంత్రి మాత్రం అందుబాటు ధరలోనే ఎన్‌జీఐసీ టెలికాం సేవలను అందిస్తుందని ప్రకటించారు. తక్కువ ధరలతో భారత్ సాధించిన మొబైల్ డేటా విప్లవాన్ని అనుసరిస్తామని తెలిపారు. ఆ దేశంలో వచ్చే పదేళ్ల పాటు 5జీ సేవలను అందించేందుకు ఎన్‌జీఐసీ అనుమతులు పొందింది. దీనికి ఎంటీఎన్ ఘనా, వొడాఫోన్ ఘనా, ఎయిర్‌టెల్‌టిగో నుంచి పోటీ ఎదురవనుంది. ప్రస్తుతానికి ఎన్‌జీఐసీలో రిలయన్స్‌కు ఎలాంటి ఈక్విటీ వాటాలు లేవు. ఆఫ్రికాలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న అసెండ్ డిజిటల్ సొల్యూషన్స్, కె-నెట్ కంపెనీలు ప్రధాన ఇన్వెస్టర్లుగా ఉన్నాయి. వీటికి 55 శాతం వాటా ఉంది. ఘనా ప్రభుత్వానికి 10 శాతం వాటాలున్నాయి. భవిష్యత్తులో ఈక్విటీ వాటా తీసుకునే అవకాశం రిలయన్స్‌కు కల్పిస్తామని ఎన్‌జీఐసీ ప్రతినిధి తెలిపారు. అంతకంటే ముందు వారి పెట్టుబడులకు తాము విలువ చేకూర్చగలమనే నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉందన్నారు.

# లాభాల్లో స్టాక్ మార్కెట్ సూచీలు.. 23,000 ఎగువన నిఫ్టీ




ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య దేశీయ స్టాక్ సూచీలు సోమవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం 9:27 గంటల సమయంలో సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 75,552 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 46 పాయింట్లు లాభపడి 23,003 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.09 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, ఎల్ అండ్ టీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. విప్రో, ఎం అండ్ ఎం, మారుతీ, ఏషియన్ పెయింట్స్, టైటన్, పవర్‌గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, నెస్లే ఇండియా, రిలయన్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు నష్టపోతున్న జాబితాలో ఉన్నాయి. అమెరికా మార్కెట్లు గతవారాన్ని లాభాలతో ముగించాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు అదే బాటలో పయనిస్తున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం నికరంగా రూ.944 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.2,320 కోట్ల వాటాలను కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 82.29 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వాణిజ్య భాగస్వామ్యాల్లో లోటే ఎక్కువ

దిల్లీ: మన దేశం నుంచి వివిధ దేశాలకు ఎగుమతులు, అక్కడి నుంచి దిగుమతులు జరుగుతుంటాయి. మన ఎగుమతుల బిల్లు కంటే, దిగుమతుల బిల్లు అధికంగా ఉంటే, మన దేశానికి వాణిజ్య లోటుగా పరిగణించాలి. అదే మన ఎగుమతులు అధికంగా ఉండి, దిగుమతులు తక్కువగా ఉంటే, మనకు వాణిజ్య మిగులు లభించినట్లు. మనదేశంతో వాణిజ్య లావాదేవీలు అధికంగా నెరపే 10 దేశాలతో చూసుకుంటే, తొమ్మిది దేశాలతో మన దేశానికి వాణిజ్య లోటు నమోదవుతోంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో అమెరికా-భారత్ మధ్య 118.28 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం నమోదు కాగా, మనకు వాణిజ్య మిగులు 36.74 బిలియన్ డాలర్లుగా ఉండటం గమనార్హం. చైనా, రష్యా, సింగపూర్, కొరియా సహా 9 దేశాలతో మనకు వాణిజ్య లోటే నమోదైంది. 2022-23తో పోలిస్తే చైనా, రష్యా, కొరియా, హాంకాంగ్‌లతో మనకు వాణిజ్య లోటు పెరిగింది. యూఏఈ, సౌదీ అరేబియా, ఇండోనేషియా, ఇరాక్‌లతో వాణిజ్య లోటు తగ్గింది. : 2023-24లో మన దేశానికి అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా కొనసాగింది. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక 118.4 బి.డాలర్లుగా నమోదైంది. తర్వాత స్థానంలో అమెరికా నిలిచింది. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యంలో అమెరికా అగ్ర స్థానంలో ఉండేది. యూకే, బెల్జియం, ఇటలీ, ఫ్రాన్స్, బంగ్లాదేశ్‌లతో కూడా మన దేశానికి వాణిజ్య మిగులు ఉంది.



# అపార్టుమెంట్ బాల్కనీలోనూ అద్భుతమైన తోట...

పూలమొక్కలు, క్రోటన్స్ తదితర ఇండోర్ మొక్కలే కాదు, తాజా ఆకుకూరలు, కూరగాయలనూ అపార్టుమెంట్ బాల్కనీలో పెంచొచ్చు అంటున్నారు వ్యవసాయ నిపుణులు. తోట పెంపకంపై ఆసక్తి ఉన్నవారు స్థలాభావంతో నిరాశ చెందకుండా ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తే చాలంటున్నారు. ఎంపిక చేద్దామా..బాల్కనీ ఉన్నప్పుడు స్థలాభావం అనుకోవాల్సిన అవసరం లేదు. ప్రణాళికగా అన్నిరకాల మొక్కల పెంచుకోవచ్చు. ముందుగా మనసుకు నచ్చిన కూరగాయలు, పండ్ల మొక్కలేంటో నోట్ చేసుకోవాలి. తర్వాత ఎండ ఏ ప్రాంతంలో ఎక్కువ, లేదా తక్కువగా పడుతుందో గుర్తించాలి. అలాగే ఏ వేళలో ఎండవేడి ఎక్కడ ఎక్కువ ఉంటుందనేది కూడా గమనించాలి. దీనికి తగినట్లుగా ఆయా ప్రదేశాలకు తగిన మొక్కలను ఎంచుకోవచ్చు. ఎండ బాగా తగిలే చోట టొమాటో, వంకాయ, పచ్చిమిర్చి వంటివాటిని పెంచుకోవచ్చు. పుదీనా, కొత్తిమీర, మెంతి కూరవంటి ఆకుకూరల్ని పెంచేటప్పుడు రోజంతా కాకుండా ఒక పూట మాత్రమే ఎండ పడే ప్రాంతాన్ని ఎంచుకోవాలి.

**నీటి సౌకర్యం ఉందా..**

బాల్కనీ గార్డెన్‌కు నీటి సౌకర్యం నిత్యం అందేలా ఏర్పాటు చేసుకోవాలి. అలాగని మొక్కలన్నింటికీ ఒకేలా నీటిని అందించకూడదు. మొక్క, మట్టి, తొట్టె, వాతావరణం వంటివాటికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రతి మొక్క తనకు తానుగా తేమను స్వీకరించే వాతావరణాన్ని కల్పించాలి. ఎక్కువైన నీళ్లు కుండీ నుంచి బయటకు పోయేలా చూడాలి. అలాగే మట్టి పూర్తిగా పొడిబారి పోకుండా జాగ్రత్తపడాలి. ఏయే మొక్కకు ఎప్పుడు ఎరువు, నీటిని అందించాలో ఒక క్యాలెండర్‌ను సిద్ధం చేసుకోవాలి. కొన్నింటికి రోజుకొకసారి, మరికొన్నింటికి వారానికి మూడుసార్లు అంటూ లెక్క ప్రకారం తడిని అందించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇలా ఏర్పాటు చేస్తే..బాల్కనీలో ఐరన్ స్టాండ్‌లను ఏర్పాటు చేసుకుని గ్రోబ్యాగ్స్‌లో కూరగాయలు పెంచుకోవచ్చు. అలానే తక్కువ స్థలంలో ఎక్కువ రకాల్ని పెంచాలనుకుంటే ట్రేల్లో ఆకుకూరలు నాటుకోవచ్చు. తీగ జాతి కూరగాయ పాదులను గ్రిల్‌కి అల్లుకునేలా చేయొచ్చు. అయితే దీనికోసం కాస్త పెద్ద కుండీని ఎంచుకుంటే బలంగా ఎదుగుతాయి. వెర్టికల్ గార్డెనింగ్ పద్ధతిలో ఎత్తు తక్కువగా పెరిగే టొమాటో వంటి రకాల్ని ఎంచి పెంచితే స్థలం కలిసి వస్తుంది.



# ఆ బడిలో... ఇంటి పనులూ నేర్పుతారు!

పుస్తకాల్లో ఉన్నది బుర్రకి ఎక్కించుకుని, పరీక్షల్లో పేజీలు నింపేయడమేనా చదువంటే... దానివల్ల ర్యాంకులు వస్తాయేమో కానీ, లైఫ్‌స్కిల్స్ పిల్లలకు పెద్దగా ఒంటబట్టవు. మార్కులు రాకపోతే జీవితం లేదనుకుని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడానికి అదీ ఒక కారణం. అందుకే చైనా పాఠశాలల్లో చిన్నారులకు చిన్నప్పటి నుంచీ రకరకాల వృత్తి విద్యాకోర్సులు నేర్పుతున్నారు. వ్యవసాయం నుంచీ వంట దాకా ప్రతిదాంట్లోనూ శిక్షణ ఇస్తున్నారు. కలిసిమెలిసి బతకడం, కష్టపడి జీవించడం, ఎవరి పనులు వాళ్లే చేసుకోవడం వంటివాటిని పిల్లలకు అలవరుస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నారు. ప్రతిరోజూ ప్రతిరోజూ మనం తినే అన్నం.. పొలం నుంచి ప్లేటులోకి ఎలా వస్తుందో చెప్పమంటే పదేళ్ల దీపక్ ప్రశ్నార్థకంగా చూశాడు. బాల్కనీలో బట్టలు ఆరేస్తున్న తల్లి- ఐదో తరగతి చదివే తన కూతురు అంకితని లవంగాలు తెచ్చి పక్కింటి ఆంటీకి ఇవ్వమంటే 'అవి ఎలా ఉంటాయి' అని అడిగింది ఆ చిన్నారి. నీళ్ల ట్యాపును రిపేరు చేస్తున్న ఓ తండ్రి తన కొడుక్కీ ఆ పనిని నేర్పిద్దామని పిలిస్తే... పట్టించుకోకుండా ఫోనులో మునిగిపోయాడు ఆ పిల్లాడు. నిజానికి ఇవన్నీ వయసుకు మించిన పనులేం కాదు, అంత అర్థం కానివి అంత కంటే కాదు. పిల్లలు దృష్టి పెట్టకపోవడంతో, ఇంట్లోనూ నిత్యజీవితంలోనూ మనకు ఉపయోగపడే వాటి గురించి వారికి ఏ మాత్రం అవగాహన ఉండక- జీవన నైపుణ్యాలకు ఆమడ దూరంలో బతికేస్తున్నారు పిల్లలు. వారిని ఆ దిశగా లాగుదామన్నా అనాసక్తి చూపుతున్నారు. ఉంటే హోమ్ వర్క్‌లు, లేదంటే మొబైల్, ట్యాబ్‌ల్లో మునిగితేలడమే అందుకు కారణం. పైగా ఒంటరిగా గడపడానికి అలవాటు పడి, పెరిగి పెద్దయ్యాక టీమ్ వర్క్‌లో ఇమడలేక నానా ఇబ్బందులూ పడుతున్నవారు ఎందరో. ఇలాంటి పరిస్థితుల్లో మార్పు తీసుకొచ్చి.. చదువొక్కటే ప్రపంచం కాదని చెబుతూ పిల్లలకు మొగ్గదశలోనే అన్ని పనులూ నేర్పించాలనుకుంది చైనా విద్యా మంత్రిత్వ శాఖ. ఇందుకోసం 'లేబర్ కోర్సు' పేరిట ఓ కరిక్యులమ్‌ను రూపొందించి స్కూళ్లలో కొత్త సిలబస్‌ను పిల్లలకు పరిచయం చేస్తోంది.



# కావలసినట్లు ఉడికిస్తుంది!

ప్రయాణాల్లో ఉన్నప్పుడు, వేగంగా వండాల్సి వచ్చినప్పుడు... పదే పదే దగ్గరుండి ఉడికిందో లేదో చూసుకోనక్కర్లేకుండా...అవి తయారైపోతే ఎంత బాగుంటుందో అనిపిస్తుంది కదా! అలాంటి పరికరమే ఈ ప్రెసిషన్ కుక్కర్. వేడినీళ్లు నింపిన పాత్రలో నిలువుగా దీన్ని అమర్చి... ఫుడ్‌గ్రేడ్ జిప్‌లాక్ కవర్లలో ఉడికించాల్సిన కూరగాయలు, మాంసం వంటివాటిని ఉంచి అందులో వేయాలి. ఫోన్‌తో అనుసంధానం చేసిన యాప్‌లో ఆయా పదార్థాల వివరాలను నమోదు చేయాలి. దాన్ని బట్టి ఈ పరికరం ఉష్ణోగ్రతను దానంతట అదే సెట్ చేసుకుంటుంది. పదార్థం ఉడకగానే... సందేశాన్ని ఫోన్‌కి అందిస్తుంది. దీనివల్ల పొయ్యితో పనిలేకుండానే సగం వంటని ఎంచక్కా దీనిలోనే పూర్తి చేసేయొచ్చు. బాగుంది కదూ!



# బొమ్మ పక్కనే రంగులూ...




నలుపూతెలుపుల్లోని బొమ్మల్ని నచ్చిన రంగులతో అందంగా మార్చడమంటే పిల్లలకు ఎంతో ఇష్టం. అందుకే రకరకాల కలరింగ్ బుక్స్‌ని కొనుక్కుంటారు. అయితే వాటికి రంగులు అద్దడానికి విడిగా వాటర్ కలర్స్, పెయింటింగ్ బ్రష్‌ల సెట్ అంతా ఉండాల్సిందే. అలా కాకుండా పుస్తకంలోనే కలరింగ్ పేపర్లతోపాటూ వాటర్ కలర్స్, బ్రష్‌లూ వస్తే ఎంత సౌకర్యంగా ఉంటుంది. ఇదిగో ఆ వీలును తీసుకొస్తూ వచ్చిందే 'ప్యాకెట్ వాటర్ కలరింగ్ బుక్'. ఇదీ మామూలు కలరింగ్ బుక్‌లానే బొమ్మలతో ఉంటుంది కానీ పక్కనే రంగులూ ఉంటాయి. నీళ్లతో వాటిపైన అద్దుతూ ఆ రంగుల్ని బొమ్మలపైన వేయొచ్చు. ప్రయాణాల్లో చిన్నారులు సరదాగా రంగులు వేయడానికి ఈ ఒక్క పుస్తకాన్ని తీసుకెళితే చాలు.







# రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాల పరిష్కారానికై..

## ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీ లో పలువురు కేంద్రమంత్రులతో సమావేశం అయ్యారు. మొదటగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తో తన కార్యాలయంలో సమావేశమై భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాలో నూతన గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా వరంగల్, ఆదిలాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం లో ఎయిర్‌పోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.అనంతరం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో ఆయన సమావేశం అయ్యారు. తెలంగాణలో నూతన కోకోనట్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కేంద్రమంత్రిని కోరారు. ఆయిల్ ఫామ్ మీద 28% దిగుమతి సుంకం విధించి, దేశీయంగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆయిల్ పామ్ మీద ఇంపోర్ట్ డ్యూటీ విధిస్తేనే ఆ పంట సాగు చేసే రైతులకు ప్రయోజనం ఉంటుందని చెప్పారు.దిగుమతులను తగ్గించి దేశీయంగా ఉత్పత్తిని ప్రోత్సహిస్తే పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యం తగ్గించవచ్చని అన్నారు.ఆ కోవలోనే ఆయిల్ పామ్ కు కు కేంద్రం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు.అలాగే ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేటలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేయాలని కూడా ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రికి తుమ్మల నాగేశ్వరరావు విన్నవించారు. అంతే కాకుండా ఇటీవలి ఖమ్మం జిల్లా వరదల గురించి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించారు. జరిగి నష్టాన్ని కేంద్రమంత్రి కళ్ళారా చూసిన నేపథ్యంలో తగిన మొత్తంలో కేంద్రం నుంచి సహాయం అందజేయాలని కోరారు.అందుకు



కేంద్రమంత్రి స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టంపై నివేదిక రాగానే త్వరగా సహాయం అందిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆయన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ ను కలిసి, తెలంగాణ లో ఎక్కువగా పండే పంటలకు రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని కోరారు.

అదే విధంగా ఆయన తన ఢిల్లీ పర్యటనలో భాగంగా , ఢిల్లీ లోని భారత మండపంలో జరుగుతున్న ప్రపంచ ఆహార సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో భాగంగా లులు గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ,మోనిన్ ఇండియా ఎండీ జెర్మైన్ అరౌద్,బిఎల్ అగ్రో ఎండీ నవనీత్ రవికర్ లతో పాటు పలు ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యి తెలంగాణ రాష్ట్రంలో లభ్యమయ్యే అవకాశాలను వివరించి, ప్రాసెసింగ్ యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రానికి రావాలని వారికి ఆహ్వానించారు.అదే విధంగా సదస్సులో భాగంగా భారత్ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్ను సందర్శించి రాష్ట్రానికి చెందిన పలు స్టాల్ లను పరిశీలించారు.

ఆయన న్యూఢిల్లీలోని లీలా ప్యాలస్ హోటల్లో డెలాయిట్ ఇండియా నిర్వహించిన గ్రోత్ విత్ ఇంపాక్ట్ - గవర్నమెంట్ సమ్మిట్ లో పాల్గొని లీడర్స్ టాక్ సెషన్లో భాగంగా "వికసిత్ తెలంగాణ" అంశంపై ప్రసంగించారు.

# ఎర్రబారిన పంటలకు..నష్ట పరిహారం అందించాలి

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** గత 15 రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల పత్తి పంటకు ఎర్ర తెగులు సోకిందని,రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం అందించాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో పర్యటించిన వారు ఎర్రబారిన పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా పత్తి 2500 ఎకరాలు,వరి 2600 ఎకరాలు,మిర్చి 1730,పెసర 150 ఎకరాలు నష్టపోయారని వ్యవసాయ అధికారుల క్షేత్ర పరిశీలనలో తేలిందని ఆయన అన్నారు.పెట్టుబడి కోసం లక్షల రూపాయల అప్పు తెచ్చి పెడితే రైతులకు చివరికి కన్నీరు మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.పత్తి పంట కొన్నిచోట్ల ఎర్ర తెగులు బారిన పడగా, మరికొన్నిచోట్ల వర్షం నీరు నిల్వ ఉండటంతో మొక్కలు చనిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సామాన్ నిర్విరామంగా రైతులకు సంవత్సరానికి మూడు విడుదలగా

6 వేల రూపాయలు అందిస్తున్నదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి రాగానే రైతుబంధును నిలిపివేసిందని ఆయన అన్నారు. పంటలకు పసల్ బీమా పథకం అమలు చేస్తే



రైతులకు ఇప్పుడు ఈ దుస్థితి వచ్చేది కాదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పత్తి మిర్చి ఇతర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని లేనియెడల బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని ఆయన అన్నారు.

# పోషణ అభియాన్ కార్యక్రమం లో వైద్య పరీక్షలు నిర్వహణ

**మద్నూర్ / సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** ఉమ్మడి మండలాల్లో నిర్వహించినటువంటి పోషణ అభియాన్ కార్యక్రమం లో డో%శీ%గ్లీ పి. హెచ్. సి. వైద్యురాలు శ్రీలేఖ వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలేఖ చిన్న పిల్లలకు బరువు, హైట్, ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. పోషణ అభియాన్ కార్యక్రమానికి వచ్చిన పిల్లల యొక్క తల్లిదండ్రులకు పిల్లల యొక్క ఆరోగ్య క్షేమలు, పోషక పదార్థాలు, పిల్లల యొక్క ఎదుగుదల, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చిన్న పిల్లలకు వైద్యురాలు శ్రీలేఖ చదువు పట్ల దృష్టి పెట్టి భవిష్యత్తులో మీరు కూడా పెద్ద డాక్టర్ కావాలని, పేదలకు వైద్యం ద్వారా సేవాలు అందించి వారి యొక్క ఆశీర్వాదలు పొందాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్న పిల్లలకు అడికోవడానికి పరికరాలు ఉండటం తో వారికి కొంత సమయం ఆదుకోవడానికి ఆసక్తి కనబర్చాలని కోరారు. చిన్న పిల్లలు ఇంటి వద్ద అల్లరి చేయకుండా అమ్మ మాట వినాలని కోరారు. ఫోన్లు అసలు మొట్టుకోవద్దని తెలిపారు. చిన్న పిల్లలు ఫోన్లు పట్టుకుంటే వారికి కంటి దోషం ఏర్పడటం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ముందర ఎక్కువగా ఫోన్లు వాడారదని తెలిపారు. అంగన్వాడీ ఇచ్చే పోషక పదార్థాలు చిన్న పిల్లలకు అందించి వారు ఆరోగ్యంగా



ఉండే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మండలాల అంగన్వాడీ సభ్యులు, వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

# బూత్ అధ్యక్షులను సన్మానించిన కేంద్ర హెూంశాఖ

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

గంభరాపేట మండలం కార్యకర్తలకు ఎంపీ ఎలక్షన్లో ఓటింగ్లో 80 శాతం పోలింగ్ అయి ఉండి బిజెపికి ఎక్కువ ఓట్లు వచ్చిన బూతుల అధ్యక్షులకు సన్మానం చేస్తా అని ఇచ్చిన మాట ప్రకారం గంబీరావు పేట మండలం నుండి ముచ్చర్ల గ్రామం బూత్ అధ్యక్షులు కావేటి దుర్గేష్ యాదవ్ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో నాగంపేట్ రాజిరెడ్డి, గోరంట్ల రవీందర్,మల్ల రెడ్డి పేట ఆంజనేయులు,సందీప్ రెడ్డి, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కు పార్టీకి కార్యకర్తలము ఎప్పటికీ తోడుగ ఉంటామని తెలియజేశారు



## జర్నలిస్ట్ సమ్మయ్య కుటుంబానికి ఐజెయు నేతల పరామర్శా..

**- సమ్మయ్య కుటుంబానికి ఆర్థిక సాయం..**



**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన వార్త స్టాప్ రిపోర్టర్ అబ్బుగోని సమ్మయ్య కుటుంబ సభ్యులను టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ మాట్లాడుతూ పాత్రికేయుడుగా సమ్మయ్య సేవలు చిరస్మరణీయమని అన్నారు. మొదటినుంచి ఒకే సంస్థలో పని చేస్తూ ఆ సంస్థ అభిమానాన్ని చూరగొన్నారని ఆయన ప్రశంసించారు. ఖమ్మం ముస్తఫా నగర్ లోని సమ్మయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరఫున రూ .13500 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ , టి యు డబ్ల్యూ జే ఐజేయు నగర కమిటీ కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, నాయకులు జనార్ధనాచారి ,ఏలూరు వేణుగోపాల్ ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్ లో బోర్ వితరణ..





**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్ 2024-2025 లయన్ స్టిక్ ఇయర్ లో భాగం గా వైరా లోని బ్రాహ్మణపల్లి నందు గల స్మశాన వాటికు బోర్ నిర్మాణం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా డిస్టిక్ 320%జు% గవర్నర్ లయన్ యారాల ప్రభాకరరెడ్డి పాల్గొని మాట్లాడుతూ డిస్టిక్ లో మొదట గా పర్మినెంట్ ప్రాజెక్ట్ చేసిన గ్రేట్ విజన్ క్లబ్ పిఎస్టి లను అభినందించారు. పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి వాసులు బోర్ కావాలి అని మురళీకృష్ణ ని సంప్రదించగా 10 మందికి ఉపయోగపడే బోరును వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ సభ్యుల సహకారం తో పర్మినె ట్ ప్రాజెక్ట్ లో భాగం గా బోర్ నిర్మాణం చేస్తారు. బ్రహ్మణవల్లి వాసులు అందరు డాక్టర్ కాపా మురళీకృష్ణ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో విడిజి 2 లయన్ కెవి. ప్రసాద్, జిఎల్ టి కోఆర్డినేటర్ లయన్ సతీష్ కుమార్, కోడె జి ఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉంద్రు వరలక్ష్మి, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, సిహెచ్ వెంకటేశ్వరావు, సిహెచ్ నాగేశ్వరావు, ఏపురి రాజారావు, కౌన్సిలర్ కన్నెగంటి హుస్సేన్, పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆశ్రమంలో డా.విజేందర్ రావు, రామలక్ష్మణులు, ప్రసాద్ లకు ఘన నివాళులు




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.19/ అక్షరం న్యూ**ంటబీకొత్తగూడెం పట్టణ బస్ స్టాండ్ వద్ద గల ప్రకృతి ఆశ్రమంలో డా.విజేందర్ రావు, గుడివాడ రామలక్ష్మణులు, జివిబి ప్రసాద్ రావుల సంస్మరణ సభ, ఆశ్రమ సలహాదారు మొక్కల వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ముందుగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. డా.విజేందర్ రావు సమాజానికి అందించిన వైద్య, సామాజిక సేవలను, రామలక్ష్మణులు అందించిన కార్మిక, రాజకీయ, సామాజిక సేవలను, జీవిబి ప్రసాద్ అందించిన విద్య, కళా సేవలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జేబీ శౌరి, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యర్రా కామేష్, పిసిసి సభ్యులు నాగ సీతారాములు, ఆశ్రమం నిర్వాహకులు సుగుణ రావు, మల్లెల రామనాథం, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, సింగరేణి అధికారులు శ్రీకాంత్, రిటైర్డ్ జిఎం ఎస్ వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, సింగరేణి ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆన్తోటి, నాగేశ్వరరావు, షేక్ నబీ సాహెబ్, గౌసుద్దీన్, డాక్టర్ ప్రసన్న కుమార్, ఆనంద్, శివ, మారపాక రమేష్, గుండపు నేనిసతీష్, రాజశేఖర్, తోగరు రాజశేఖర్, సైమన్, తదితరులు పాల్గొన్నారు. సభకు వచ్చిన వారికి మొక్కలు రాజశేఖర్ మొక్కలను అందజేశారు.

## సుంకం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన.. మాజీ ఎమ్మెల్యే దాసరి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:** మండలంలోని పెగడపల్లి గ్రామంలోని సుంకం మల్లారెడ్డి తల్లి సుంకం సరోజన మృతి చెందగా గురువారం మృతుని కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఇందులో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, తెరాస యూత్ మండల అధ్యక్షుడు నూనెటి కుమార్ యాదవ్ , కూకట్ల నవీన్ యాదవ్, అడ్డగుంట శంకర్, మల్యాల రవి, నేరెళ్ల రవి, పింగిలి సత్యనారాయణ రెడ్డి, తొట్ల చింటూ, రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు రూ.2లక్షల 25వేల అందజేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** వరద బాధితుల సహాయర్థం వివిధ వర్గాల వ్యక్తుల నుంచి సేకరించిన రూ. 2లక్షల 25వేల మొత్తాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు గురువారం ఐడీవోసీ లో అందజేశారు.

## వివిధ దశదినకర్మ కార్యక్రమాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్






**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** ఇటీవల అనారోగ్యానికి గురై మరణించిన కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబడిపూడి రంగయ్య మరియు సాతాని గూడెం గ్రామానికి చెందిన బొలిగొర్ల సురేష్ ల దశదిన కర్మ కార్యక్రమంలో మరియు జోగ్గూడెం గ్రామానికి చెందిన హట్కర్ బుల్లి సంవత్సరీక కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. బాధిత కుటుం బాలను పరామర్శించి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారికి నేనున్నానంటూ భరోసా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే .ఫతే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాదు, చింతల వెంకయ్య శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు బాదావత్ నాగరాజు బండి లక్ష్మీనర్సు, ,గుగులోతురవి, అంబడిపూడి సత్యం, కొమ్మినేని కృష్ణయ్య, సత్తి వీరబాబు మెట్టెల సైదు బాబు, దుద్దుకూరు నాగేశ్వరరావు బాదావత్ బాబు, యలమద్ధి యాదగిరి, హట్కర్ శంకర్, హట్కర్ జుంకీలాల్, జరపల గణేష్ లక్ష్మయ్య , అజ్మీర భీముడు, జరపల రాజేష్, జరపల రవీందర్ హ ట్కర్ పార్వతి, జరపల చిన్ని, జరపల హరిదాస్ జరపల చంద్రు నాయక్ జరపల మోతిలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ బట్టు శంకర్ నాయక్, జరపల ఫుల్ సింగ్, భూక్య లక్ష్మణ్ నాయక్, ఇస్లావత్ సామ్య బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం...

**- పెద్ద మునగాల నాడు ఉత్తమ పంచాయితి .**
**- నేడు మురికివాడ గ్రామ పంచాయితీ లో పడకేసిన పారిశుధ్య ...**







**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** పెద్ద మునగాల నాడు ఉత్తమ పంచాయితి నేడు మురికివాడ గ్రామ పంచాయితీ లో పడకేసిన పారిశుధ్య రెండు నెలలుగా తగ్గని జ్వరాలు ఒక్కొక్క ఇంట్లో వేలది రూపాయల కర్చు విల విల లాడుతున్న ప్రజానీకం పట్టించుకోని అధికారులు అందు బాటులో వుండని పంచాయితి సెక్రటరీ గ్రామం మొత్తం అంధకారం వెలగని వీధి లైట్లు దోమల తో అల్లాడుతున్న డ్రైనేజ్ లు ఏటు చూసిన మురికి రెండు నెలలు గా తగ్గని విష జ్వరాలు వర్ష కాలం లో ఇంత వరకు ఒక్కసారి కూడా బ్లీచింగ్ చల్లించకుండా ఫాగింగ్ కూడా చేయని వైనం గ్రామంలో ప్రతీ ఒక్కరు విష జ్వరంతో బాధపడుతున్న వారే ఇప్పటికీ తగ్గని జ్వరాలు ఒక్కొక్క ఇంటికి వైద్యం కోసం లక్ష ల అప్పు చేసి వైద్యం కోసం ఇక్కట్లు ఎన్ని సార్లు చెప్పిన పాట్టించుకొని అధికారులు మూడు నాలుగు రోజులకు మంచినీటి సమస్య ఇప్పటికైనా కలెక్టర్ జోక్యం చేసుకుని గ్రామాల్లో పారిశుధ్యం నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈ నెల 30 తేదీ లోపు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి...

**- ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి అర్హులైన అభ్యర్థులు**
**- - ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ వైద్య కళాశాల నందు ఖాళీగా ఉన్న పలు పోస్టులను అవుట్ సోర్సింగ్ పద్దతిలో నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈ నెల 30 తేదీ లోపు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీ పోస్టుల్లో ల్యాబ్ అటెండెంట్స్-15, స్టోర్ కీపర్/డాటా ఎంట్రీ ఆపరేటర్/స్టెనో/టైపిస్ట్/రికార్డ్ క్లర్క్/రికార్డ్ అసిస్టెంట్-7, రేడియోగ్రఫీ టెక్నీషియన్(ఆర్టి)-3, రేడియోగ్రఫీ టెక్నీషియన్. (ఇసిజి)-2, రేడియోగ్రఫీ టెక్నీషియన్(సిటీ-స్కాన్)-3, అనేస్థీషియా టెక్నీషియన్-4, ధోభీ/ఫ్యాకర్స్-4, ఎలక్ట్రీషియన్-2, ప్లంబర్-1, డ్రైవర్ హెవీ వెహికిల్-1, థియేటర్ అసిస్టెంట్-4, గ్యాస్ ఆపరేటర్-2, వార్డు బాయ్-4, మొత్తం 52 పోస్టులు ఉన్నట్లు ఆయన అన్నారు.

# ఎదుళ్ల చెరువును పరిశీలించిన ల్యాండ్ సర్వే అధికారులు

**- పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణకు గురైన ప్రాంతాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది...**
**- డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్ ధర్మారావు**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కేంద్రం లో గల ఏదుళ్ళ చెరువు కబ్జా కు గురికావడంతో స్థానిక రైతులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ల్యాండ్ సర్వే అధికారులు సర్వే చేపట్టారు. ఎదుళ్ల చెరువు రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వేనెంబర్756 లో శిఖం భూమి 113.15 ఎకరాలు మేర ఉంది. చెరువు ఆయకట్టు సుమారు 148. ఎకరాలు కాగా, లోతట్టు 113.ఎకరాలు నీటి నిల్వ ఉంది ప్రస్తుతం ఈ చెరువుకు సంబంధించిన భూమి ప్రధాన రహదారి పక్కన లోతట్టు ప్రాంతాలు ఆక్రమణకు గురికావడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్ ధర్మారావు ఆధ్వర్యంలో చెరువును పరిశీలించి సర్వే పనులు ప్రారంభించారు. చెరువు ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణకు గురైన ప్రాంతాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ పి ఏ ఈ శ్రీనివాసరెడ్డి, తల్లాడ ఆర్ఐ భాస్కర్, మండల సర్వేయర్ భరత్ రైతులు నాయకులు పాల్గొన్నారు.







# అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి





**- సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం నూతనకల్ సిపిఎం శాఖా మహాసభల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటేశ్వర్లు జండా ఎగరవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు మాట్లాడుతూ 2012వ సంవత్సరం తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇంతవరకు మంజూరు కాలేదని పలు సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుల అవసరం తప్పనిసరి అయినా గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదు ఈ ప్రభుత్వం వచ్చి పది నెలలు కావచ్చునా ఇంతవరకు రేషన్ కార్డులు ప్రక్రియ మొదలు కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు రేషన్ కార్డు తప్పనిసరి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు మంజూరు చేయకుండానే పథకాలు అమలు చేయటం ఈ ప్రభుత్వం పథకాలను అమలు చేయడం నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ 13 సంవత్సరాల కాలంలో అనేకమంది పెళ్లిళ్లు అయి రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం జరిగిన మహాసభలో కర్లకంటి శ్రీనివాసరావును నూతనకల్ శాఖా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, కళ్యాణపు కృష్ణయ్య షేక్ నన్నేసాహెబ్ గండమాల ఆనందరావు బండారు వెంకటేశ్వర్లు వంగూరి లోకేశ్వరరావు కళ్యాణపు వీరయ్య దారెల్లి కృష్ణ పమ్మి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురం గ్రామంలో రైతులకు పంటలపై అవగాహన..





**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** వల్లాపురం గ్రామంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాల, ఆశ్వారావుపేట విద్యార్థులు గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో వివిధ రైతులు పండించు పంటల నమునా, పండించే విధానంలో మెలుకువలు, నేలల రకాలు, ఏ నేలలలో ఏ పంటలు పండించాలి, పండించేటప్పుడు ఎదురయ్యే సమస్యలను ఏ విధంగా అధిగమించాలో కళాశాల విద్యార్థులు విశ్లేషణాత్మకంగా రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె విస్తరణ శాస్త్ర-వేత్త. ఫణి, శ్రీ,కళాశాల పిఆర్ డా" కె. శిరీష మాడమ్, విద్యార్థినిలు జె. యమున, ఆర్ .ప్రణతి, ఆర్ .కళ్యాణి, మాన్య, సాయిప్రియ, రైతులు రాణా ప్రతాప్, సత్యనారాయణ, ఎన్ .శ్రీనివాస్ , వి. వలరాజు, వి. బాబురావు, మహిళా రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాగు నీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు కాపాడాలి





**- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన.**

**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 19 (అక్షరంన్యూస్):** వైరా:- సాగు నీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువ గండ్లు పడి గత 18 రోజుల నుంచి సాగు నీరు రాకపోవడంతో జిల్లా లో సాగర్ ఆయకట్టు పరిధిలో, పాలేరు రిజర్వాయర్ పాత కాల్వ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడటం తో రైతులు కల్లూరు ఇరిగేషన్ ఆఫీస్ వద్ద ఆందోళనకు పిలుపు ఇవ్వడం తో ప్రభుత్వం తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులను ముందస్తు అరెస్ట్, వెంకటేశ్వరరావు భవన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అని పాలేరు రిజర్వాయర్ సమీపంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ గండి మరమ్మతులను సత్వరమే పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలు కు సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చి ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆగస్టు 15 ప్రారంభం చేసిన సాగు నీరు సాగర్ లింక్ కెనాల్ పూర్తి చేయకపోవడం తో గోదావరి జలాలు అన్నారు.సాగర్ ఎడుమ కాలువ గండ్లు సత్వరమే పూర్తి చేసి సాగు నీరు విడుదల చేసి లక్షల ఎకరాల్లో పంటలు కాపాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం మండల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, మాడపాటి వెంకట్ సంక్రాంతి పురుషోత్తం, పారుపల్లి శ్రీనాథ్, మల్లెంపాటి ప్రసాద్, గుడిమెట్ల మోహన్ రావు, గుడిమెట్ల రజిత, తోట కృష్ణవేణి, పాసంగులపాటి చలపతిరావు యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు ఎస్ కె పాషా, ఎస్ కె బాబు ,చిత్తూరు మురళి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609